

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 8 ఆగస్టు 2025




## ఎమ్మెల్యే సాక్షిగా.. తెలుగు తమ్ముళ్ల కుమ్ములాట



4 లో

తన్నుకున్న ఇరు వర్గాలనేతలు

ఓజిలి టీడీపీ మండలఅధ్యక్షుని ఎన్నికలో తెలుగుతమ్ముళ్లు బాహాబాహి

ఎమ్మెల్యే విజయశ్రీ, నియోజకవర్గ పరిశీలకులు ఎదుటే రెండు వర్గాల మధ్య కుమ్ములాట

ఓవర్గం విజయకుమార్ నాయుడును ప్రపోజల్ చేయగా మరో వర్గం గున్నం రెడ్డి మధుసూదన్ పేరు ప్రపోజల్

మాకు కావాలంటే మాకు కావాలంటూ ఓ వర్గంపై మరోవర్గం పిడుగుద్దులు

## రెంటల్ బైకు కుదువ పెట్టేసాడనే నెపంతో దళిత యువకుడ్ని చితకబాదిన వైసీపీ రౌడీ మూకలు

5 లో

పోలీసుల అదుపులో యువకుడ్ని చావబాదిన బైక్ రెంటల్ యజమానులు అనిల్ రెడ్డి, జగ్గారెడ్డిలు

అజ్ఞాతంలోకి వెళ్లిన బాధితుడు పవన్... దినేష్ కోసం ప్రత్యేక పోలీసు బలగాలు... ఈస్ట్ డీఎస్పీ






## వేడుకగా కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ప్రారంభం





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సాయి సిల్క్ (కళామందిర్) సంస్థ ఆధ్వర్యంలో ఎయిర్ బైపాస్ రోడ్డులోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ వస్త్ర షోరూంను గురువారం అత్యంత వేడుకగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక ధర్మ ప్రచార కర్త త్రిదండి అహోబిలం రామానుజ జీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు పాల్గొని కాంచీపురం వర మహాలక్ష్మి సిల్స్ షోరూంను ప్రారంభించారు. త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ వరాహస్వామి సహకారంతో ఏడు కొండలపై కొలువైన కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరుని పాదాల చెంత తిరుపతి నగరంలో వరమహాలక్ష్మి పేరుతో కాంచీపురం సిల్క్ వస్త్ర నిలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ వస్త్రాలయం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయతతో నిండిన మంచి వస్త్రాలను మహిళలకు అందించి ఆదరణ పొందుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్ డైరెక్టర్ కల్యాణ్ మాట్లాడుతూ తమ సంస్థ 70వ షోరూంను ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ షోరూంలో స్వచ్ఛమైన కంచిపట్టు చీరలు, హ్యాండ్లూమ్, బనారస్, పటోలా, కోట, పైతాని, కుప్పడం, ప్రీమియం, ఎత్నిక్ వంటి అనేక రకాల ఆధునాతన డిజైన్లలో ఆకర్షణీయమైన

మిగతా 8లో







## తెప్పలపై విహరించిన మువ్వ గోపాలుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తెప్పోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాతంతో సేవలో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణం మొదటి గంట రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి మూలవర్లకు అభిషేకం అర్చన రెండవ గంట, సర్వదర్శనం వేణుగోపాల స్వామికి



వారికి స్నానపన తిరుమంజునం, పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన నిర్వహించారు. ఉత్సవార్ల సమర్పణ శుద్ధి తిరువీధి ఉత్సవం, ఉత్సవాలను సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో భాజా భజంత్రీలు వేద పండితులు మంత్రోచ్చారణ వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూరవర్తించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారు ఊరేగింపు అనంతరం స్కంద పుష్కరిణలో తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామి వారికి నీరాజనం పలికారు. ఓం నమో నారాయణా అంటూ నినాదాలు చేశారు. పుష్కరిణి చుట్టూ విద్యుద్దీపలక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈఓ రవి, సూపర్డెంట్ ముని శంకర్, సురేష్ కుమార్ ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్, మల్లికార్జున, భాస్కర్, మురళీమోహన్, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## రేపు గరుడ సేవ ట్రయల్ రన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** పవిత్రమైన శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 9న తిరుమలలో గరుడ సేవ ఘనంగా నిర్వహించనున్నారు. మలయప్ప స్వామి వారు గరుడ వాహనంపై ఆలయ ప్రాంగణంలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ గరుడ సేవ శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో నిర్వహించే గరుడ సేవకు ముందు జరుగుతున్నందున, టీటీడీ ఈ గరుడ సేవను ట్రయల్ రన్‌గా నిర్వహించనుంది.

## తల్లిపాలు అమృతంతో సమానం: సీడీపీఓ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తల్లిపాలు అమృతం లాంటివని, పుట్టిన వెంటనే బిడ్డలకు పాలివ్వడం ఆరోగ్యకరమని సీడీపీఓ ఉమా మహేశ్వరీ పేర్కొన్నారు. ఐసీడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు ముగిశాయి. గురువారం నాయుడుపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ ముగింపు వేడుకలను నిర్వహించారు. డాక్టర్ శంకరయ్య, సీడీపీఓ ఉమామహేశ్వరీ



లు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలల వరకైనా బిడ్డకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరికి అంగన్ వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు. ఎంఈఓ-2 మునిరత్నం, ఐసీడీఎస్, హెల్త్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ వాయిదా పడ్డ అధ్యక్షుల ఎన్నికలు

### పట్టణ అధ్యక్షులుగా 3 పేర్లు... రూరల్ అధ్యక్షులుగా 7 పేర్లు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో రైల్వే గేటు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్వేక్షణలో తెలుగు దేశం పార్టీ పరిశీలకులు శివ ప్రసాద్ ఆధర్యంలో గురువారం పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ముందుగా తడ, దొరవారి



సత్రం, మండలాల వారితో వేరువేరుగా సమావేశమై మండల పార్టీ అధ్యక్షులుగా, కార్యదర్శులుగా ప్రతిపాదించిన పేర్లను తీసుకోవడం జరిగింది. అదే విధంగా సూళ్లూరుపేట. మండలానికి సంబంధించి అధ్యక్ష పదవికి ఏడుగురు పేర్లను ప్రతిపాదించడం జరిగింది. అందులో కొక్కు శంకరయ్య, సుబ్రమణ్యం, వెంకట రాయల్, మురళి రెడ్డి, చం దారెడ్డి, వెంకట సుబ్బయ్య, జానీ, ఉన్నారు. అదే విధంగా పట్టణ తెలుగు దేశం పార్టీ కి ముగ్గురు వారిలో ప్రస్తుతం కొని సాగుతున్న ఆకుతోట రమేష్, ఎ.జీ. కిషోర్, మచ్చా మాదవ నాయుడు, పేర్లను తీసు కావడం జరిగింది. వీటిని పార్టీ అదిస్టానానికి పంపడం జరుగుతుందని పరిశీలకులు తెలిపారు.

**విలేకర్లను అగౌర పరిచిన తిరుమూరు...** పార్టీ సంస్థాగత ఎన్నికలకు స్థానిక ఎమ్మెల్యే విజయశ్రీ పిలుపు మేరకు కవరేజ్ కొరకు వెళ్లిన విలేకర్లను తిరుపతి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తిరుమూరు సుదాకర్ రెడ్డి అందరిలో అగౌర పరిచారు. మిమ్మలను ఈ మీటింగ్కి ఎవరు పిలిచారు. ఎందుకు వచ్చారు. అని అడగడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే ఆహ్వానం మేరకే విలేకర్లు పోవడం వలనే మాకు ఈ అవమానం జరిగిందని జరిగిన విషయాన్ని ఎమ్మెల్యే అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం.

## ముగిసిన గూగుల్ ఏఐ ఎసెన్షియల్స్ వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఐబీఎం, ఐక్యు ఎసి, అనుదీప్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "గూగుల్ ఏఐ ఎసెన్షియల్స్" అనే అంశంపై రెండు రోజులు పాటు జరిగిన వర్క్ షాప్ గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సీనియర్ టెక్నికల్ ట్రైనర్ అనుదీప్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ సుబ్రహ్మణ్యం రెడ్డి హాజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటే ఏమిటి వాటి రకాలను, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, రోబోస్ వంటి రంగాలలో ఏ విధంగా ఉపయోగిస్తారో అన్న విషయాలను తెలియజేశారు. అతిధి మధు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న స్కిల్స్, స్పెషలైజేషన్స్ బట్టి గూగుల్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని రెజ్యూమ్ ను అప్డేట్ చేసుకోవడానికి మెలకువలను అనుదీప్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందిస్తామని




తెలిపారు. విద్యార్థులు అభిరుచి మేరకు ఇతర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఐబీఎం కోఆర్డినేటర్ డా.కె.ఉమారాణి, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డా.శ్రీలక్ష్మి, డా.బాలకృష్ణ ప్రియ, పి.ఆర్.భారతి, సంఘమిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ల చోరీలలో సూత్రధారులు, పాత్రధారులెవరో.. నిగ్గు తేలేనా..?

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,మోటర్లు, విద్యుత్ వైర్లు చోరీకి గురయ్యాయని ఆక్వా రైతులు పలువురు కొంత కాలంగా గగ్గోలు పెట్టారు.ఆక్వా సాగు చేపట్టిన సన్న, చిన్నకారు రైతాంగానికి చెందిన లక్షల రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు,విద్యుత్ వైర్లు చోరీ కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు కూడా కొందరు తెలిపారు. చోరీలకు పాల్పడ్డ కొంతమంది అనుమానితులను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు రైతులు తెలిపారు. పోలీసులు రాజీ మార్గాలతో సన్న, చిన్నకారు రైతాంగానికి మోసం చేస్తారన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఆయా గ్రామాల్లో ఆక్వా రైతులకు చెందిన విద్యుత్ సామాగ్రి కోటిరూపాయలకు పైగా చోరీకి గురైనట్లు రైతులు పలువురు ఆరోపించారు. ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు, విద్యుత్ వైర్లచోరీలలో అసలైన పాత్రధారులు, సూత్రధారులను గుర్తించి, నిగ్గు తేల్చి రైతాంగానికి న్యాయం చేయాలని మేజర్‌న్యూస్ ఎదుట కొందరు వాపోయారు. ఆక్వా దొంగల వెనుక అసలైన సూత్రధారులు, పాత్రధారులెవరో రేపటి సంచికలో సమగ్ర కథనం.



## బీజేపీ సారథ్య సభను విజయవంతం చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ తిరుపతిలో నిర్వహించనున్న సారథ్యంసభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గూడూరు అర్బన్ మండలం బిజెపి కార్యాలయంలో అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన తిరుపతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. సభకు గూడూరు అర్బన్ మండల పరిధిలోని క్రియాశీలక సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా బిజెపి మహిళా నాయకురాలు ఎం బిందు రెడ్డి, ఉపాధ్యక్షులు బల్లి ప్రభాకర్, గుమ్మడి శ్రీనివాసులు, ఐ సురేష్, ధనంజయ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎం రవీంద్ర, బాలకృష్ణ గౌడ్, కోశాధికారి సిహెచ్ నిరంజన్, యువమోర్చా నాయకులు శివకుమార్, విస్తారక్ కాంతి రెడ్డి సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రోత్సవాలకు అంకురార్పణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్నవెంకటేశ్వర ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతం సేవతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు ఊరేగింపుగా తీసుకొచ్చి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. చతుష్టర్చన, పవిత్ర ప్రతిష్ట జరిపారు. భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది, ఇతరుల వల్ల తెలిసి, తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి దోషము అంటకుండా ఉండేందుకు ప్రతి ఏడాది మూడు రోజులు ఈ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలు శనివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయఅధికారులు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పనబాక రాజశేఖర్‌కు నివాళులర్పించిన నాయుకులు

### పనబాక రాజశేఖర్ లేనిలోటు తీర్చలేనిది

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు దివంగత పనబాక రమణయ్య మూడో కుమారుడు పనబాక రాజశేఖర్ ఇరిగేషన్(తెలుగుగంగ) డిపార్మెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తు జూలై 26వ తేదీ ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసిందే. గురువారం కోట రవినగర్‌లోని పనబాక స్వగృహం నందు పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. పనబాక రాజశేఖర్ సంతాప సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలు కుటుంబ సభ్యులైన మాజీ సౌత్ ఇండియా రైల్వే అధికారి డాక్టర్ పనబాక కృష్ణయ్య, మాజీ కేంద్ర మంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మి దంపతులు హాజరయ్యారు. ఇరిగేషన్‌డిపార్టెంట్ అధికారులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాలు, ఇరిగేషన్ శాఖ యూనియన్ నాయకులు పాల్గొన్నిపనబాక రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఇరిగేషన్ డిపార్మెంట్ తెలుగు గంగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాపనిచేస్తూ అతి పిన్న వయసులో అకాల మరణం చెందారు. ఏ రైతు వెళ్లి ఆయనను కలిసినఎంతో ఓపికగా రైతుల సమస్యలు విని వారికీ మంచి సూచనలు, సలహాలు ఇచ్చి సమస్యలకు పరిష్కారం చూపివారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పనబాక కృష్ణయ్య, పనబాకలక్ష్మి దంపతులు, యల్లసిరి గోపాల్ రెడ్డి, చెవూరు దేవా



కుమార్ రెడ్డి, చంచలబాబు యాదవ్, సుధకర్ దువ్వూరు బాల చంద్ర రెడ్డి, యర్ర టపల్లి మధుసూదన్ రెడ్డి, రావుస్ విద్యా సంస్థల అధినేత కోటేశ్వరరావు, దువ్వూరు శేషు రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దువ్వూరు వెంకట రమణ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, ఉప్పల బాల కృష్ణ యాదవ్, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, పాదర్తి కోటేశ్వరరెడ్డి, కొనిశెట్టి రమేష్,గంగపట్నం చంద్ర రెడ్డి, కొఠిదల మునిగిరీష్, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,షేక్ షం షుద్దీన్, గిరి, కల్లూరు రవి, కల్లూరుబాబు, మధు తిరుమూరు మురళి, దామవరపు బాల సుబ్రహ్మణ్యం, రాయపు సుబ్రహ్మణ్యం, మంద శ్రీనివాసులు, కోటారెడ్డి, సునంద రెడ్డి, జయచంద్ర, ప్రముఖ నాయకులు, పనబాక అభిమానులు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే తెదేపా దాడులు.: ఎస్వీఎస్ రెడ్డి



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి నాయకులు గూండాలుతో దాడులు చేస్తున్నారని వైఎస్ఆర్సిపి ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీఎస్ రెడ్డి ఆరోపించారు. ఈనెల 12వ తేదీ జరగనున్న పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో శాసన మండలి సభ్యుడు రమేష్ యాదవ్, వైఎస్ఆర్సీపీ నాయకులు రామలింగా రెడ్డి, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై తెదేపా శ్రేణులు అత్యంత దారుణంగా దాడి చేసి గాయపరచడం, వాహనాలను ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. ఓడిపోతారనే భయంతో తెదేపా నాయకులు గూండాలతో దాడులకు తెగబడడం దుర్మార్గమని ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. ప్రజా ప్రతినిధి పైనే దాడులకు తెగబడితే ఇక సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏంటని? ఎస్వీఎస్ రెడ్డి ప్రశ్నించారు. పోలీసులు, ఎలక్షన్ కమిషన్ దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించి, ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం మొలకలపూడి గిరిజన కాలనీకి చెందిన



నిడిగంటి సుబ్బయ్య కుటుంబ సభ్యులకు స్థానిక సచివాలయ మాజీ కన్వీనర్, తెదేపా యువ నాయకులు సుంకర కృష్ణ యాదవ్ 5వేల ఆర్థికసాయం అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం నిడిగంటి సుబ్బయ్య మృతి చెందగా అంత్యక్రియ లకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కొంతకాలం తమ వ్యవసాయ పనులకు తోడుగా ఉంటూ వచ్చిన సుబ్బయ్య మరణ వార్త తెలుసుకుని కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సాయం అందించినట్లు కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకట రమణయ్య, జనసేన నాయకులు రక్కోలు శేఖర్ పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలతో సూపరిపాలన

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం చిల్లకూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి



అడుగుకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రాలపై పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి ఛైర్మెన్ తానంకి నానాజి ప్రజలకు వివరించారు. గురువారం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి సంక్షేమంపై గ్రామనందు డోర్ టూ డోర్ ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి ప్రజలకు వివరిస్తూ సూపరిపాలన కరపత్రం అందిఒచారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు పిఎసిఎస్‌పర్సన్ ఇన్‌చార్జ్ రామచంద్రారెడ్డి, రాజేంద్ర, శివ బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైకాపా యువనేత శరత్ మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని దుగరాజపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నేత శరత్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. గత 10 సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి పార్టీలో క్రియాశీలక రాజకీయాల్లో దుగ్గరాజుపట్నం పంచాయతీ పరిధిలో పని చేశారు, మృతి చెందిన శరత్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబం కన్నీరు మున్నీరైంది. గూడూరు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు ఆ కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

## టీటీడీపై మాట్లాడే నైతిక అర్హత కరుణాకర్ రెడ్డికి లేదు: ఎమ్మెల్యే

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడుపై అసత్య ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో బిఆర్ నాయుడు, టిటిడి ఉన్నతాధికారులు తిరుమల పవిత్రతను పునరిద్ధించారని ఆయన చెప్పారు. గురువారం సాయంత్రం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రత మంటకలిసిందని విమర్శించారు. టిటిడి ఛైర్మన్‌గా కరుణాకర్ రెడ్డి ఉన్న కాలంలో కల్తీ నెయ్యి కుంభకోణం చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. కల్తీనెయ్యి కేసు విచారణ కొనసాగుతోందని ఈ కేసులో కరుణాకర్ రెడ్డి జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం మరింతగా కల్పించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం, మూడో క్యూ కాంప్లెక్స్ ప్రతిపాదనలను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు చేస్తే దానికే ఉలిక్కిపడి కరుణాకర్ రెడ్డి అసత్య ఆరణోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర సర్వీసుల నుంచి తన బినామి ధర్మారెడ్డిని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి నియమించి శ్రీవారి టికెట్స్ అమ్ముకోవడం నుంచి కల్తీ నెయ్యి వరకు కమీషన్లు పంచుకున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. పదిహేను నెలల కాలంలో తిరుమల, తిరుపతి ప్రశాంతతను పునరుద్దరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకే దక్కిందన్నారు. లడ్డూ ప్రసాదాలు తినేపరిస్థితి గత ప్రభుత్వ హయాంలో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టి నాణ్యమైన లడ్డూ, అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నారని ఆయన చెప్పారు. దేవుడంటే నల్లరాయి అన్న కరుణాకర్ రెడ్డి ముమ్మాటికి నాస్తికుడేనని ఆయన పునరుద్ఘాటించారు. మీడియాను అడ్డం పెట్టుకుని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుపైనా, ప్రభుత్వంపైనా నిందలు మోపడం ఆపాలని కరుణాకర్ రెడ్డికి ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి పాల్గొన్నారు.

## వెనుకబడిన కులాల వారికి మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**కెవిబి.పురం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం జనసేన పార్టీ



ఇంచార్జ్ ఆదేశాల మేరకు కేవిబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి.థామస్ 1994, 1998 సంవత్సరం 6 ఆరు వేల ఏకారాలు పట్టలు పంపిణీ చేయాలి అని మండల జనసేన పార్టీ ఇంచార్జ్ థామస్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారికి విన్నవించడం జరిగింది. 1700 ఎకరాలు ఫ్రీ హోల్డ్ చేసి 4333.74 ఫారెస్ట్ ఎగువపుత్తురు, కంద్రిగా, కళాత్తురు, కాట్రపల్లి, రాజుల కంద్రిగా, ఆదివారం, కోవనూరు, అంజూరు, గ్రామాలకు సంబంధించి డిస్పుట్ కింద పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించాలని తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యాప్రసాద్ మరియు సత్యవేడు సమన్వయ కర్త కూరపాటి శంకర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెంటనే పర్షిస్కరిస్తాం అని తెలియజేయడం జరిగింది. తామెప్పుడూ వెనుకబడిన కులాల వారికి అండగా ఉంటామని అలాగే వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామయ్య ఆచారి అన్నారు. గురువారం అరవపాళెంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయా గ్రామాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించారు. అర్జీలపై పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కాపులూరు కోరారు. ఎంపీడీవో మనోహర్ గౌడ్ మాట్లాడుతూ రెవెన్యూ,రేషన్ కార్డులు, పెన్షన్లు,నీవేశన స్థలాలు,పక్కా గృహా నిర్మాణాల కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, బిజెపి చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి,స్థానిక పంచాయితీ కార్యదర్శి గురవయ్య,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

### బాల్య వివాహ నిరోధక చట్టంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలవల్ల కలిగే దుష్ఫలి తాలు అత్యంత ప్రమాదకరమైనది అని జిల్లా కలెక్టర్



సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రం నందు, జిల్లా బాలల పరిరక్షణ సమితి మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రపంచ తల్లిపాల పోషణ వారోత్సవాల, పీసీ అండ్ ఈఎన్‌డిటి చట్టం ఇతర మహిళా, శిశు సంబంధిత చట్టాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, ఐసీడీఎస్ పిడి వెంకటేశ్వరి, బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు, కౌమార దశ గర్భధారణలు, బాల్య లైంగిక వేధింపులు, బాల్య అక్రమ రవాణా, మత్తుపదార్థాల దుర్వినియోగం బాలకార్మికుల ప్రభావిత ప్రాంతాలను గుర్తించేందుకు సర్వేలు నిర్వహించాలి. అందుకు, మెడికల్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు టీంగా ఏర్పడి పైకార్యక్రమాలను అరికట్టాలని తెలిపారు, అత్యంత ప్రమాదకర ప్రాంతాలను మ్యాప్ చేసి, ఆ ప్రాంతాలలో తక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామస్థాయిలో బాలసంక్షేమ పరిరక్షణకమిటీ సమావేశాలు నిర్వహణ ప్రతి నెలా మొదటి, మూడవ శుక్రవారం గ్రామ వార్డు స్థాయిలో బాల సంక్షేమ పరిరక్షణ కమిటీ, బాల్యవివాహ నిరోధక పర్యవేక్షణ కమిటీ సమావేశాలు నిర్వహించాలి. బాలల అక్రమరవాణా, లైంగిక వేధింపులపై నిఘా బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల నివారణపై నిత్యం నిఘా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహార లోపంతో సరైన బరువు లేకుండా ఉన్న పిల్లలను గుర్తిం చి. వారికి మంచి పౌష్టికాహారం అందజేయాలని ఆదేశించారు. మాతృ గర్భంలో బిడ్డ ఎదుగుతున్న దశలోనే పోషక ఆహారంపై దృష్టి పెట్టాలని, అందుకు ఐసిడిసి అధికారులు గర్భిణీలకు సూచనలు సలహాలు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలతో అధిక దిగుబడులు

**కోట, మేజర్‌న్యూస్:** నూతన వరి వంగడాలతో అధిక దిగులు సాధించవచ్చని ఆత్మ పీడీ ఈ.మురళి పేర్కొన్నారు. గురువారం కోట మండలంలోని గూడలి మరియు తిన్నెలపూడి గ్రామాలలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్యసంస్థ నెల్లూరు ఆధ్వర్యంలో నూతన వరి వంగడాలపై క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఇందులో భాగంగా ఆత్మ పిడి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడమే లక్ష్యమని తెలియజేశారు. ప్రతి సీజన్లో వరి పంట పండించడం వలన అధికలాభాలు పొందలేరని ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న వంటి పంటలు పండించడం ద్వారా రైతులు అదనపు ఆదాయము పొందవచ్చునని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మురళి, కోట మండల వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి డి.సాయి కుమార్, రైతులు పాల్గొన్నారు.



**NOTICE**

I, Panchanam Hemamalini, aged about 28 years wife of J.Lokesh, Hindu, residing at D.No.5-57/a, Marlabanda Village, Kasiralla Post, Yadamari Mandal, Chittoor Dist. AP do hereby solemnly affirm and state as follows:

1. I am the Deponent herein and residing in the above address

2. I submit that in my Aadhar Card No.4488 7978 6943 and SSC Certificate issued by the Board of Secondary Education, My full surname with name was included as PANCHANA, HEMAMALINI.

3. I Submit that in the Government DIET, Certificate issued by Deputy Commissioner, for Govt. Examinations, my name without full surname was included as P.HEMAMALINI. Therefore, both the names with full surname i.e., PANCHANAM HEMAMALINI and P.HEMAMALINI are one and the same and belongs to my names.

4. I submit that in my Educational record my father's name with spelling was recorded as P.VARADARAJULU. but in the said Govt. Diet Certificate, my father's name with spelling was included as P.VARADHARAJULU. Both the said names with spelling i.e., P.VARADARAJULU and P.VARADHARAJULU are spelt with one and the same person belongs to my father's names. Therefore, I am making this declaration.

Signed by
P.Hemamalini

# చేనేత కుటుంబాలకు, కార్మికులకు కూటమి ప్రభుత్వం రాయితీలు

## - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం చేనేత దినోత్సవం కానుకగా ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపులు చేనేత కార్మికులకు రాయితీ ప్రకటించారు. శ్రీకాళహస్తి ప్రసిద్ధి వాయు లింగేశ్వర స్వామి, కలంకారి వస్త్రాలు జగన్ ఐదేళ్లలో చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. వైసిపి హయంలో అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేనేత కార్మికులు అభివృద్ధి, సంక్షేమానికి కూటం ప్రభుత్వం కట్టబడింది. త్వరలో నేతన్న నేస్తం 25000 ఇస్తాం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం అమలుపై గురువారం నాడు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత దినోత్సవం కానుకగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. చేనేత వస్త్రాలపై ఐదు శాతం జీఎస్టీ తగ్గించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించడం శుభ పరిణామన్నారు. శ్రీకాళహస్తి అంటే అందరికీ రెండు గుర్తొస్తాయని ఒకటి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో వాయులింగం రెండవది కలంకారి కార్మికులు తయారుచేసిన కలంకారి వస్త్రాలన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్లు పాలనలో చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేశారని, వైసీపీ హయాంలో అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు వారు నేచిన నూలుతోనే ఉరికొయ్యలకు ఉరి వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నేతన్న నేస్తం కింద 25 వేలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మరొక పథకం అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చేనేత కార్మికులు. వారి కుటుంబాలు అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చంద్రబాబు అన్ని విధాల పనిచేస్తున్నారని పేర్కొన్నారు.



# బస్ షెల్టర్ కూల్చివేత దారులపై చర్యలు తీసుకోండి: తపసి మురళి రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని తొండవాడముఖద్వారం వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను కూలగొట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థుడు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, ఆ రహదారిలో ప్రయాణికులు కోసం గతంలో నిర్మించిన బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవటంతో దాని పక్కనే ప్రభుత్వ భూమితో పాటు మరికొంత తన పట్టా భూమిలో దాత ఇందు మౌలి రెడ్డి బస్సు షెల్టర్ నిర్మించారు. బుధవారం రాత్రి సదరు బస్ షెల్టర్ కు దక్షిణం వైపు గల భూమిలో వెంచర్లు వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తమ ఆర్థిక స్వలాభం కోసం హిటాచితో బస్సుషెల్టర్ కూల్చివేయటమే కాకుండా వాల్టా చట్టాన్ని అతిక్రమించి సుమారు 200 సంవత్సరాల వయసు గల ప్రయాణికులకు నీడనిస్తున్న మర్రిచెట్టు కొమ్మలను పూర్తిగా తొలగించి చెట్టును పేర్లతో సహా పెగలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామ స్తులు అడ్డుకున్నారని మురళి రెడ్డి పోలీసు కు ఫిర్యాదు చేశాడు. పదిమందికి ఉపయోగపడే బస్సు షెల్టర్‌ను, మర్రి చెట్టును తొలగించిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పై చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ఫిర్యాదులో కోరారు.





# తిరుపతి పార్లమెంటు రహదారి సమస్యలపై లోక్‌సభలో గళమెత్తిన ఎంపి గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని రహదారి సమస్యలపై కేంద్రం స్పందించింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. జాతీయ రహదారి -16 పై సూళ్ళురుపేట వద్ద, జాతీయ రహదారి -716 పై కరకంబాడి వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన విజ్ఞప్తులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల వివరాలు కోరారు. శ్రీకాళహస్తి-తడ, గూడూరు-రాపూరు-రాజంపేట, ఊతుకోట-తడ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చమని అభ్యర్థిస్తూ ప్రభుత్వానికి వినతులు అందాయా, అలా అయితే సాధ్యాసాధ్యాల అధ్యయన వివరాలు, బడ్జెట్ కేటాయింపుల వివరాలు తెలుపమని కోరారు. ఇదే అంశాలపై గతంలో కేంద్ర మంత్రికి పలుమార్లు ఎంపి విజ్ఞప్తి చేశారు. కాగా నేడు ఇదే అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించారు. జాతీయ రహదారి-16 పై సూళ్ళూరుపేట షార్ సర్కిల్ వద్ద కి.మీ 81.050 వద్ద రోటరీ జంక్షన్, పాదచారుల కోసం కిమీ 80.970 వద్ద ఇప్పటికే అండర్‌పాస్ లను అభివృద్ధి చేసినట్లు మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఇవి తడ-నెల్లూరు వరకు ఉన్న జాతీయ రహదారి నాలుగు లైన్ల ప్రాజెక్టులో భాగంగా పూర్తయ్యాయని తెలిపారు. కరకంబాడి వద్ద చిన్నఒరంపాడు నుంచి రేణిగుంట జాతీయ రహదారి 716 నిర్మాణంలో బాగంగా రెండు ముఖ్యమైన అండర్ పాస్‌ల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు. కి.మీ 118.057 వద్ద కరకంబడి రైల్వే క్రాసింగ్ దగ్గర లైట్ వెహికులర్ అండర్‌పాస్, కి.మీ 118.885 వద్ద కట్టపుట్టాలమ్మ ఆలయం సమీపంలో వెహికులర్ అండర్‌పాస్ నిర్మించనున్నారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టును 28 జనవరి 2025న కాంట్రాక్ట్ ద్వారా అప్పగించారని అన్నారు. ఈ పనులు మొదలయ్యాక తరువాత రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా, అయితే, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనలు కేంద్రానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. కాని ఈ రహదారుల నిర్మాణం కోసం ఎలాంటి అధ్యయనం, ఆమోదాలు, బడ్జెట్ కేటాయింపులు లేవని స్పష్టం చేశారు.



# చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

– డి ఆర్ ఓ మోహన్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చేనేత మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందిఅని డిఆర్ఓ మోహన్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా చేనేత శాఖ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా గొప్ప ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లోనే జరిగిన సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ మన దేశంలో ఆర్థికకార్యకలాపాలునిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. తెలిపారునేతమగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది అని తెలిపారు.చిత్తూరు జిల్లాలో సుమారు 600 హ్యాండ్లూమ్ వీవర్స్ కుటుంబాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీవింగ్ వృత్తి మీద ఆధారపడుతున్నాయి డైయింగ్, సైజింగ్, వార్పింగ్ మొదలైనవి.వీవింగ్ ప్రాముఖ్యంగా పెనుమూరు, సదుము సోమాల, నగరి కర్వేటినగరం మండలాలలో చేనేత కార్మికుల ఉన్నారుపెనుమూరు వీవర్స్ లుంగీలు ఉత్పత్తి చేస్తున్నారు, నగరి వీవర్స్ కార్టన్ బై సిల్క్ సారీలు జిల్లాలో 10 హ్యాండ్లూమ్ వీవర్స్ సహకార సంఘాలు ఉన్నాయన్నారన్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్‌ల చోరీలలో సూత్రధారులు, పాత్రధారులెవరో నిగ్గు తేలేనా..?

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలో పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు, విద్యుత్ వైర్లు చోరీకి గురయ్యాయని ఆక్వా రైతులు పలువురు కొంత కాలంగా గగ్గోలు పెట్టారు.ఆక్వా సాగు చేపట్టిన సన్న, చిన్న కారు రైతాంగా నికి చెం దిన లక్షల రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రా న్స్ఫార్మర్లు, మోటార్లు, విద్యుత్ వైర్లు చోరీ కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు కూడా కొందరు తెలిపారు. చోరీలకు పాల్పడ్డ కొంతమంది అనుమానితులను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు రైతులు తెలిపారు. పోలీసులు రాజీ మార్గాలతో సన్న,చిన్నకారు రైతాంగానికి మోసం చేస్తారన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఆయా గ్రామా ల్లో ఆక్వా రైతులకు చెందిన విద్యుత్ సామాగ్రి కోటిరూపాయలకు పైగా చోరీకి గురైనట్లు రైతులు పలువురు ఆరోపించారు. ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు, విద్యుత్ వైర్ల చోరీలలో అసలైన పాత్రధారులు, సూత్రధారు లను గుర్తించి,నిగ్గు తేల్చి రైతాంగానికి న్యాయం చేయాలని మేజర్ న్యూస్ ఎదుట కొందరు వాపోయారు.ఆక్వా దొంగల వెనుక అసలైన సూత్రధారులు, పాత్రధారులెవరో రేపటి సంచికలో సమగ్ర కథనం.



# ఎమ్మెల్యే సాక్షిగా తెలుగు తమ్ముళ్లు కుమ్ములాట

**-తన్నుకున్న ఇరు వర్గాలనేతలు**

**-ఓజిలి టీడీపీ మండలఅధ్యక్షుని ఎన్నికలో తెలుగుతమ్ముళ్లు బాహాబాహి**

**-ఎమ్మెల్యే విజయశ్రీ, నియోజకవర్గ పరిశీలకులు ఎదుటే రెండు వర్గాల మధ్య కుమ్ములాట-ఓవర్గం విజయకుమార్ నాయుడును ప్రపోజల్ చేయగా మరో వర్గం గున్నం రెడ్డి మధుసూదన్ పేరు ప్రపోజల్ మరోసారి రచ్చకెక్కిన తెలుగు తమ్ముళ్ల గొడవ..**

**-ఓజిలి మండల టీడీపీ కన్వీనర్ ఎంపికలో**

**- రెండు వర్గాల మధ్య కుదరని ఏకాభిప్రాయం, తోపులాట, ఘర్షణ..**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి టీడీపీ మండల అధ్యక్ష ఎన్నిక రసాభాసగా మారింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ పరిశీలకులు శివప్రసాద్ సాక్షిగా టీడీపీ నేతలు రెండు వర్గాలుగా మారి కుమ్ములాటకు దిగారు. అధ్యక్ష పదవి మాకు కావాలంటే మాకు కావాలంటూ ఒకరిపై ఒకరు పిడుగుద్దులు వర్షంకురిపించారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన ఓజలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్నికల్లో తెలుగుతమ్ముళ్లు రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒక వర్గం గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేరును ప్రపోజల్ పెట్టగా మరో వర్గం గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి పేరును ప్రపోజ్ చేసింది. రెండు వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మా వర్గానికే అధ్యక్ష పదవి కావాలంటూ రెండు వర్గాల నాయకులు ఘర్షణకు దిగి పిడుగుద్దుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో ఓజిలి మండల కన్వీనర్‌ల పేర్ల సేకరణలో స్వల్ప వివాదం చోటు చేసుకుంది. ఒక దశలో నాయకులు ఒకరిపై ఒకరు దాడులకు దిగే క్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ, నియోజకవర్గ పరిశీలకులు జెడ్ శివ ప్రసాద్ఇరువర్గాల వారితో మాట్లాడి వివాదాన్ని హద్దు మనకి చేసే క్రమంలో వారిని లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు పోటీపడ్డాయి. వీరిలో ఓజిలి గ్రామానికి చెందిన శివ మరో వర్గం లో పెదపరియ గ్రామం నుండి సుధాకర్ అనే వ్యక్తులు మండల అధ్యక్ష పదవి తమకు కావాలంటే తమకే కావాలని ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే విజయశ్రీ,అబ్జర్వర్ల ముందే స్టేజి పైకి వచ్చి బాహా బాహి కి దిగి పిడిగుద్దులు గుద్దుకుంటూ యుద్ధ వాతావరణం తలపించారు, ఎమ్మెల్యే వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఎమ్మెల్యేను అక్కడనుండి తీసుకెళ్ళిపోవడంతో ప్రమాదం తప్పింది. హుటాహుటిన సిఐలు బాబి, సంగమేశ్వర రావు, ఎస్సైలు దారం ఆదిలక్ష్మి, నాగరాజు పోలీసులు కల్పించుకోవడంతో విషయం కాస్త సద్దుమణిగింది. క్రమశిక్షణ మరిచి వీధి రౌడీల్లా అందరి ముందే కొట్లాటకు దిగిన వీరు మండలాధ్యక్షులుగా ఎన్నికైనా వారి ప్రవర్తన ఎంత క్రూరంగా ఉంటుందో అని స్థానిక ప్రజలు టిడిపి శ్రేణుల్లో చర్చ మొదలైంది.



## –పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించాలన్నదే : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించాలన్నదే పార్టీ అధిష్టాన లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండలలో ఓజిలి, పెళ్లకూరు, నాయుడు పేట పట్టణ, మండల కన్వీనర్ లు, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో కార్యక్రమంలో ఎమ్మెల్యే, నియోజకవర్గ అబ్జర్వర్ జెడ్ శివ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఆయా మండలాలకు సంబంధించి కన్వీనర్‌ల ఎంపిక కొరకు నాయకుల నుంచి పేర్లను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండల కన్వీనర్‌ల ఎంపికను పఠిష్టంగా నిర్వహిస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడి నాయకుల్లో పట్టుఉన్న వారికే కన్వీనర్‌లుగా అధిష్టానం ఎంపిక చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్‌నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, కనుమూరు. గోపాల్‌రెడ్డి, ఎద్దల ధనుంజయ రెడ్డి,ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, డాక్టర్ దార అంకయ్య,రవీంద్రారెడ్డి,ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్. ఖలీల్ భాషా,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్ రాజు, అల్లా బక్షు, కార్తీక్ రాజు, కోటేశ్వరరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కమలాకర్, ఫ్రాంక్లిన్, ఓజిలి వెంకటయ్య, సుబ్రహ్మణ్యం రాజు, ప్రభాకర్ నాయుడు, సురేష్‌రాజు, వినోద్‌కుమార్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ పక్కాగా వసూలు చేయాలి

**- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి**
**- ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జీఎస్టీ పక్కాగా వసూలు చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. చిత్తూరు డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పన్ను దారుల నుంచి జీఎస్టీ వసూలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నా పన్ను పరిధిలోకి రాని సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. డిఫాల్టర్స్ బ్యాంక్ అటాచ్మెంట్ విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిల్లుల చెల్లింపుల ముందు టాక్స్ డిడక్షన్ తప్పనిసరిగా అమలు చేసి రెవెన్యూ లోటును నివారించాలన్నారు. అన్ని ప్రొఫెషనల్ సర్వీసు సంస్థలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్/మెడికల్ ప్రొఫెషనల్స్ తప్పనిసరిగా జీఎస్టీ పరిధిలోకి రావాల్సిందేనన్నారు. మున్సిపల్ కమిషనర్లు వార్డుల్లో పర్యటించి పన్నులు విధించే ప్రక్రియను బలోపేతం చేయాలన్నారు. పన్నులు వసూలు పెంపునకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్థానిక సంస్థలు సమన్వయంతో పని చేయాలన్నారు. స్థిరాస్తుల గుర్తింపు, బకాయిల వసూళ్ల సందర్భంలో ఆస్తులను జప్తు చేయడంలో రెవెన్యూ శాఖ, పన్నుల ఎగవేస్తున్న నకిలీల గుర్తింపు, కేసుల నమోదు, పన్నుల ఎగవేస్తున్న నకిలీల గుర్తింపు, కేసుల నమోదు, ఎస్టీటీపీ కేసులలో ఎన్ఐఆర్ నమోదు చేయడంలో పోలీస్ శాఖ, మైనింగ్ లైసెన్సులు మంజూరు చేసే ముందు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ లైసెన్సుల పునరుద్ధరణ సందర్భాల్లో వాణిజ్య పన్నుల శాఖ నుంచి బకాయిలు లేవన్న సర్టిఫికెట్లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో మంత్రి అనగాని సత్య ప్రసాద్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ రెవిన్యూ శాఖామంత్రి అనగని సత్యప్రసాద్ దర్శించుకు న్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమ యంలో స్వామి వారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం రంగనా యకుల మండపంలో వేద పండి తుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ... శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్టు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని... మొన్న అన్నదాత సుఖీభవ ఇవాళ చేనేత కార్మికులకు..అలాగే నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు ఇస్తున్నట్టు... రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు.

## నేడు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నేడు వరలక్ష్మీ వ్రతం నిర్వహించడానికి టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దాదాపు 25 వేల మంది అమ్మవారిని దర్శనానికి వస్తారని అంచనా. అన్నప్రసాదాల తోపాటు మౌలిక వసతుల కల్పనకు సిద్ధం చేశారు. టీటీడీ అధికారులు. పాత పోలీస్‌స్టేషన్ వద్ద భక్తులు వేచి ఉండేందుకు జర్మన్ షెడ్లు, అక్కడి నుంచి ఆలయంలోకి వెళ్లడానికి క్యూలైన్లను ఏర్పాటు చేసారు. ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పాంచరాత్ర ఆగమోక్తంగా వరలక్ష్మీ వ్రతం జరగనుంది. కుంకుమార్చన కౌంటర్లో క రెంటు బుకింగ్ ద్వారా 150 టిక్కె ట్లను ఇవ్వ నున్నారు. శుక్రవారం ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. సర్వదర్శనం మినహా ఎలాంటి సేవలు ఉండవని అధికారులు తెలిపారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. కోటి విరాళం అందించిన సికెపిసి ప్రాపర్టీస్ ఎండీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళంగా అందింది. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి దాత సికెపిసి ప్రాపర్టీస్ ఎండి చిరాగ్ పురుషోత్తం ఈ మేరకు విరాళం డిడిని టిటిడి చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎందరో పేద రోగులకు శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తున్న టిటిడి ఔదార్యాన్ని దాత కొనియాడారు. గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది పేదలకు ఉచిత సేవలందిస్తున్న ఇలాంటి గొప్ప ట్రస్ట్‌కు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం అందజేసినందుకు దాతను టీటీడీ చైర్మన్ అభినందించారు.



## చేపలవలలో చిక్కుకున్న కొండచిలువ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెక్కుంది పంచాయితీ ఇటిక నెల్లూరు గ్రామ సమీపంలోని చెరువులో గురువారం చాపలకు వలవేయడంతో సుమారు 7 అడుగుల కొండచిలువ చేపల వలలో చిక్కుకొన్నది. ఆ పామును చూడడానికి చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో వారు ఆపామును అడవి ప్రాంతంలో వదిలేశారు.



## నగరంలో కమిషనర్ విస్తృత తనిఖీలు



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వర్షాల నేపథ్యంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్ నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కాలనీలు, మేజర్ కాలువలను పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరడం, మేజర్ డ్రైన్లను, ఇతర మురుగునీటి కాలువల్లో పరిస్థితిపై తనిఖీలు నిర్వహించారు. గురువారం వేకువజామున కురిసిన వర్షానికి నగరంలో పలు ప్రాంతాల్లో నీరు నిలిచింది. రామ్ నగర్ కాలనీ “ఏ క్లాస్”లో వర్షం నీరు నిలిచిన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. వర్షం నీటిలోనే వెళ్లి స్థానికులతో మాట్లాడారు. నీరు నిలవకుండా ఎలాంటి చర్యలు తీసు కోవాలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులతో చర్చించారు.

రెంటల్ బైకు కొదువ పెట్టేసాడనే నెపంతో...

# దళిత యువకుడ్ని చితకబాదిన వైసీపీ రౌడీ మూకలు

**- పోలీసుల అదుపులో యువకుడ్ని చావబాదిన బైక్ రెంటల్ యజమానులు అనిల్ రెడ్డి, జగ్గారెడ్డి లు**
**- అజ్ఞాతంలోకి వెళ్లిన బాధితుడు పవన్...**
**- దినేష్ కోసం ప్రత్యేక పోలీసు బలగాలు... ఈస్ట్ డిఎస్పి**



తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్: అద్దెకు బైకు తీసుకుని దానికి చెల్లించాల్సిన రెంట్ తో పాటు బైకు ఇవ్వకపోవడంతో వైసిపి అల్లరి మూకలు, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ రెడ్డి అనుచరులు పవన్ అనే దళిత యువకుడ్ని చావ బాదిన సంఘటన గురువారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. దళిత యువకుడిని చావుబాదిన ఘటన ను రాష్ట్ర హెూం మంత్రి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ లు తీవ్రంగా ఖండించారు. ఈస్ట్ డిఎస్పి భక్తవత్సలం కథనం మేరకు... పులిచెర్ల మండలం మొరవ పల్లికి చెందిన జయరాజ్, సునీత దంపతుల కుమారుడు పవన్. పవన్ తిరుపతిలో యాక్టింగ్ డ్రైవర్‌గా పని చేసుకుంటూ కాలం వెల్లబుచ్చుచున్నాడు. ఈ క్రమంలో శ్రీనివాసన్ ఎదురుగా వైసిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి కి చెందిన బైకు రెంటల్ షాపులో పవన్ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకున్నాడు. నెల రోజుల నుండి అద్దె 30 వేల రూపాయలు దాకా కావడంతో పాటు అద్దెకు తీసుకున్న బైకును మరొకచోట పవన్ కుదువ పెట్టాడని తెలిసి బుధవారం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న పవన్ ను వైసిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అనిల్ రెడ్డి, మరో నేత జగ్గారెడ్డి, వారి అనుచరుడు దినేష్ లు పట్టుకొచ్చి అనిల్ రెడ్డి కార్యాలయంలో పెట్టి పోలీస్ లాఠీతో విచక్షణారహితంగా పవన్ చావబాధారు. దినేష్ పవన్ ను కొట్టే దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు పవన్ తల్లిదండ్రులకు వైసిపి అల్లరి మూకలు ఫోన్ చేసి బెదిరించి ఐదు లక్షల రూపాయలు తెచ్చి ఇస్తేనే మీ కుమారుడిని వదిలిపెడతామంటూ లేదంటే మీ ఇంటికి మృతదేహం వస్తుంది అని హెచ్చరించారు. అంతేకాకుండా పవన్ వస్తున్న వీడియోలను పవన్ గ్రామస్తులకు పెట్టారు. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు పవన్ తల్లిదండ్రులు జయరాజ్, సునీత లు ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు దళిత సంఘాల నాయకులతో కలిసి చేరుకున్నారు. బాధితుడు పవన్ తల్లి సునీత మీడియాతో మాట్లాడుతూ ఐదు లక్షలు డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకపోతే మీ అబ్బాయి పవన్ కిడ్నీలు అమ్ముకొని మృతదేహాన్ని పంపిస్తామంటూ వైసీపీ నేతలు వివిధ సెల్ నెంబర్లతో ఫోన్లు చేశారని పేర్కొన్నారు.

**పోలీసుల అదుపులో అనిల్ రెడ్డి, జగ్గారెడ్డిలు... ఈస్ట్ డిఎస్పి**

వైసిపికి చెందిన అనిల్ రెడ్డి, జగ్గారెడ్డిలు శ్రీనివాస ఎదురుగా బైక్ రెంటల్ షాపు ను నిర్వహిస్తున్నారని చెప్పారు. అయితే పవన్ బైకు రెంటుకు తీసుకొని అద్దె చెల్లించకపోవడంతో పాటు బైక్ను తెచ్చి ఇవ్వకపోవడంతో పవన్ ను బుధవారం బంధించి విచక్షణ రహితంగా కొట్టిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే అన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అనిల్ రెడ్డి, జగ్గారెడ్డి లను ఈస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పవన్ను చావు బదిన దినేష్ దొరికితే నిజా నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దినేష్ కోసం ఒక ప్రత్యేక పోలీస్ టీం ను ఏర్పాటు చేశామని డిఎస్పి భక్తవత్సలం మీడియాకు తెలిపారు.

**బాధిత యువకుడు పవన్ కోసం పోలీసులు గాలింపు...**

కిడ్నాపర్ల చెరలో ఉన్న పవన్ కుమార్ ఆచూకీ కోసం ఈస్ట్ పోలీసులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు పవన్ గత 45 రోజులుగా తల్లిదండ్రులకు అందుబాటులో లేదని, బుధవారం రాత్రి పవన్ తండ్రికి ఫోన్ చేసి చిత్రహింసల వీడియోలను భూమన అభినయ రెడ్డి అనుచరులు పంపించారు.

**రౌడీ రాజకీయం చేస్తే కూటమి ప్రభుత్వం ఊరుకోదు... హెూంమంత్రి**

తిరుపతిలో దళిత యువకుడు పవన్‌ను వైసిపి రౌడీ మూకలు చావ బాదడం పట్ల రాష్ట్ర హెూం మంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు రౌడీ రాజకీయం చేస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు. నిందితులు ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనని, ఈ ఘటనకు పాల్పడిన వారిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని హెూం మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు సూత్రధారులను కూడా వదిలేది లేదని హెచ్చరించారు.

**పులివెందులలో ప్రజలంతా టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారు..**
**జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్..**



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గమైన పులివెందులలో ఉన్న ప్రజలు రౌడీయిజం వద్దని, తెలుగుదేశం పార్టీ వైపు ప్రజలంతా ఆకర్షితులు అవుతున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాకు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని క్షమించేది లేదని చెప్పారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో రౌడీయిజం సహించేది లేదని, దళిత యువకుడ్ని విచక్షణారహితంగా కొట్టిన వారందరిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని మంత్రి ఆదేశించారు.




## చేనేత పరిశ్రమను ప్రోషహించడం మనందరి బాధ్యత : విసి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చేనేత కార్మికులను పరిశ్రమను పరిరక్షించి ప్రోత్సహించడం మనందరం బాధ్యతని మహిళా వర్సిటీ విసి ఉమ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్.ఎస్.ఎస్.బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో గురువారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో హ్యాండ్లూమ్ పవర్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి ఉమ, ప్రొఫెసర్ రిజిస్టర్ ఎన్ రజిని, విభాగదిపతులు డీన్లు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి స్వయంగా పవర్ వాక్‌ను ప్రారంభించి, చేనేతను ప్రోత్సహించడంలో తన నిబద్ధతను ప్రదర్శించి విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే చేనేత పరిశ్రమలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల ఆగస్టు 7న చేనేత వస్త్రాలు ధరించి కార్మికులకు మద్దతుగా నిలవాలని అధ్యాపకులను కోరారు. రిజిస్ట్రార్ ఎన్.రజిని చేనేత వస్త్రాలను ధరించే ప్రతిజ్ఞను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులతో కలిసి చేపట్టారు. చేనేత వస్త్రాలతో విశ్వవిద్యాలయం వాతావరణంలో భారతీయ సంస్కృతి సౌందర్యం అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలితాకుమారి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డా.పి.మాధవి, డా.వై. అనిత, డా.బి.విశాలి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రాథమిక పాఠశాల జయంపు (హరిజనవాడ)లో పనిచేయుచున్న చిన్న అంకయ్యను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ ఒక ప్రటనలో తెలిపారు. సదరు ఉపాధ్యాయుడు ప్రతి రోజు మద్యం సేవించి పాఠశాలకు వచ్చి 4వ, 5వ తరగతిచదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు అందయాని పేర్కొన్నారు. ఆ మేరకు అందిన ఫిర్యాదులపై బాలాయపల్లి మండల విద్యా విద్యాశాఖాధికారి ప్రాథమిక విదారణ నివేదికల ఆధారంగా క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సదరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేశామన్నారు.

## సామూహిక ధ్యాన్యం కార్యక్రమంలో పాల్గొన్న డా. చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటింటా ధ్యానం 107 వరోజు సామూహిక ధ్యానం, సజ్జన సాంగత్యం కార్యక్రమం పిరమిడ్ మాస్టర్ చెరుకూరు శివబాబు నివాసంలో ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ధ్యాన గురువు , ధ్యానంపట్ల అవగాహన పెంచుతూ ఇంతటి చక్కని సందేశాన్ని ఇచ్చిన మాకు మరెన్నో కార్యక్రమాలకు విచ్చేసి మార్గదర్శకులుగా నిలవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులు కోరారు.

## నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జవహార్ నవోదయ విద్యాలయంలో 2028-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 9వ, 11వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశాల కోసం ఏదైని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివి 2011 మే 1వతేదీ, 2013 జూలై 31వ తేదీల మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని తెలియజేశారు. అలాగే 11వ తరగతిలో ప్రవేశాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి 2009 జూన్ 1వతేదీ, 2011 జూలై 31వ తేదీల మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల విద్యార్థులు నవోదయ విద్యాలయ వెబ్ సైట్ ను సంప్రదించి సెప్టెంబర్ 23వ తేదీలోపు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

## శిశువు ఎదుగుదలకు తల్లిపాలు కీలకం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు కీలకమని ప్రోగ్రాం అధికారిణులు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత తెలిపారు. తల్లిపాలు వారోత్సవాలను పురస్కరించుకొని మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్లు సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కుంట్రపాకం గ్రామంలో తల్లి పాలు విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంగా 1992లో దీనిని ప్రారంభించారన్నారు. శిశువు అన్ని రకాలుగా ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఇందులో ఉండడంవల్ల ఆరు నెలల వరకు తల్లిపాలు శిశువుకు ఇవ్వాలన్నారు. బిడ్డకు ఇది ఒక సహజ టీకాగా వ్యవహరించి, రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లు దరిచేరనీయక శిశువు వికాసానికి తోడ్పడతాయని చెప్పారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘమిత్ర చెంచులక్ష్మి, 40 మంది బాలింతలు, గర్భవతులు, స్వయం సహాయక బృంద మహిళలు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు**
**- జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖాధికారి ఛాంబర్ లో జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో సమావేశమై అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించి పలు సూచనలు చేశారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియలో అవినీతి, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలని, అధికారులు అందించిన మార్గదర్శకాలను పాటించాలని లేనిపక్షంలో కఠని చర్యలు తప్పవన్నారు. ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ తప్పిన విద్యార్థుల వివరాలను సేకరించి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు కల్పించాలన్నారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమైనన్న విషయాన్ని విద్యార్థులకు తెలయజేయాలని సూచించారు. చదవడం, రాయడంతో పాటు కనీస పరిజ్ఞానం ఉన్న వారికి ప్రవేశాలు కల్పించాలన్నారు. పుస్తకాలు, సర్టిఫికేట్లు అభ్యర్థులకు పోస్టులో పంపడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, అడ్మిషన్ల సమయం మరింత పెంచాలని, సర్టిఫికేట్లు ఇప్పటికీ కొందరికి అందలేదని సమన్వయకర్తలు అధికారులకు విన్నవించారు. రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ సొసైటీ సమన్వయకర్త నరసింహారావు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గురుస్వామి రెడ్డి, జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీపీ మండల్‌దే



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యా ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన తరగతులకు (బీసీ కులాలు) చెందిన వర్గాలకు దక్కాయి అంటే..ఆ ఘనత బిపి. మండల్ (బిందేశ్వరి ప్రసాద్ మండల్) దేనని బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ అన్నారు. గురువారం "మండల్ డే"సందర్భంగా ఆయన విగ్రహానికి బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు గజమాలతో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంకీపురం పవన్ మాట్లాడుతూ మండల్ ఎన్నో విజయ సౌధాలను అధిరోహించినా సాదాసీదా జీవితం గడుపుతుంటారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తి బీపీ మండల్ అని, అలాంటి వారు చరిత్రలో నిలిచి పోతారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్,కేశవులు,దేవరాజులు, తిరుమల కళ్యాణకట్ట అధ్యక్షుడు కొప్పర్తి శివ,గుణశేఖర్,భాను ప్రకాష్, వెంకటేష్, శ్రీనివాసులు, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అభినందనీయం

**- బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా**



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం నగరి మండలం చింతల పట్టెడ గ్రామంలో బిజెపి నాయకులు మణివన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ కాలంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి అనే లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది.ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 2015 ఆగస్టు 7 వ తారీకును జాతీయ చేనేత దినంగా ప్రకటించారు. మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆగస్ట్ 7 నుండి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతూ, తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఇక నుండి చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం. జాతీయ చేనేత దినాన నేతన్నలకు గిఫ్ట్ ఇస్తున్న సీఎంకి చిత్తూరు జిల్లా నేతన్నల తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని తెలిపారు.ఈ సందర్భంగా చేనేత మగ్గాలలో విశేష కృషి చేసిన కుప్పుస్వామి, గణేషన్, ఏకాంబరం, రామన్, మణివన్నన్, పొన్నప్పన్ కు సన్మానం చేయబడింది.ఈ కార్యక్రమంలో చిట్టి బాబు కొల్లా, మండల అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ నాయకులు పొన్నప్పన్, మోహన్, రామన్ , కడియాల బాలకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు అమృతం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తల్లిపాలు బిడ్డకు అమృత మని ప్రధానోపాధ్యాయులు వెంకమ రాజు పేర్కొన్నారు. గురువారం విజయపురం మండలం శ్రీహరిపురం అంగన్వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు బిడ్డకు తాగించాలని వాటిలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని,రెండు సంవత్సరాలవరకు బిడ్డకు తల్లుపాలు ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలు వినోలియా, గీత పేర్కొన్నారు. తల్లిపాలు ప్రాముఖ్యతను తెలియచేసి పోస్టర్లను కేంద్రం నందు ప్రదర్శించారు. అంగన్వాడీ టీచర్ సుజాత సహహకులు గంగోత్రి, ఆశ కార్యకర్తలు సుజాత, లక్ష్మి తల్లులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విదేశీయ వస్త్రాలను కాకుండా స్వదేశీ వస్త్రాలు వినియోగించి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలోని హోమ్ సైన్స్ విభాగం, ఐఐసీ, ఐక్యూఏసి సంయుక్త ఆధ్వర్యంలో 'జాతీయ చేనేత దినోత్సవాన్ని'గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ నారాయణమ్మ హాజరై చేనేత వస్త్రాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చేనేత వస్త్రాలను ఎక్కువగా కొనడం వల్ల డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతాయి. దీని వల్ల చేనేత కార్మికులకు లాభదాయకంగా ఉంటుందని, వాళ్లకు మనం చేయూతను అందించిన వాళ్లకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటగిరి, శ్రీకాళహస్తి కలంకారి, నారాయణవరం పోచంపల్లి మంగళగిరి వంటి వివిధ చేనేత వస్త్రా ప్రదర్శనను ప్రిన్సిపల్ ప్రారంభించారు. హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.లక్ష్మీ మాట్లాడుతూ హోమ్ సైన్స్ విద్యార్థినులు స్వయంగా రంగుల అద్దకం, బ్లాక్ ప్రింటింగ్ మొదలైన వస్త్రాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. ఈ కళల వలన విద్యార్థినులు స్వయం ఉపాధిని పొందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా.భద్రమణి, డా.విద్యుల్లత, డా. కే.ఉమారాణి, సాయికుమారి, హోమ్ సైన్స్ అధ్యాపకులు డా.శ్రీవాణి, డా.నాగమణి, డా. చెంచులక్ష్మి, డా.వాణి ప్రశాంతి, డా.ఉమారాణి ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, గ్రావెల్, రవాణాకు అధికారులే గ్రీన్ సిగ్నిల్ ...

**- అధికారులు కదలాలి.. అక్రమ రవాణా ఆపాలి**
**- లేకుంటే రోడ్డు ఎక్కడం గ్యారంటీ... మాజీ ఎమ్మెల్యే కిలి వేటి హెచ్చరిక...**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజిక వర్గంలోని నాయుడుపేట మండలం నుండి ఇసుక, దొరవారిసత్రం మండలం నుండి గ్రా వెల్ , అక్రమ రవాణా యధేచ్చగా పొరుగు రాష్ట్రాలకు, రైల్వే కాంట్రాక్టర్లుకు, ప్రవేటులే అవుట్లుకు తరిలిస్తున్న ఇటు రెవిన్యూ, అటు పోలీసులు పట్టించుకోవడం లేదని వీటిని మరో పది రోజుల్లో అక్రమ వ్యాపారాలను ఆపకుంటే ప్రతిపక్ష పార్టీ అయిన వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రోడ్డు ఎక్కి ఆందోళన చేపట్టడం గ్యారెంటి అని మాజీ ఎమ్మెల్యే కిలి వేటి సంజీవయ్య హెచ్చరించారు., గురువారం తమ పార్టీ నాయుకులతో కలిసి ఆర్.డి. ఓ కార్యాలయానికి చేరుకుని. ఆర్డిఓ. కిరణ్మయిని కలిశారు. నాయుడుపేట మండలం,లో మట్టి, ఇనుక, మాఫియా ఆగడాలు రోజు రోజుకి శృతి మించి పోతున్నాయని దీంతో సామాన్యులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కూటమి పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి వై. సి.పి. పార్టీ నాయుకుల,కార్యకర్తలను టార్గెట్ చేస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న ఉద్యోగస్తులు గడుపు కొడుతూ సునకానందం పొందుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇసుక, మట్టి, మాఫియాకి అధికారుల అండ దండ ల తో రెచ్చిపోతున్నారని వారికి అధికారులే గ్రీన్ సిగ్నిల్ ఇచ్చి వారికి సపోర్టు గా ఉంటూ వారి వ్యాపారాలకు సహకరిస్తున్నారు. వారిని ఆపక పోతే మేము మేము ప్రజలతో కలిసి అడ్డు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి, మాజీ డి సి యం. డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, కలికి మాధవి రెడ్డి, తమ్మిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, మున స్వామినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు, అల్లూరు, కృఫాకర్, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ద్వారా అన్నదాతలకు పూర్తి సహాయ సహకారాలు

**ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం అధ్యక్షులు కృష్ణమూర్తి**



**కుప్పం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం అధ్యక్షులుగా కృష్ణమూర్తి గురువారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా తనను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ అన్నదాతలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. చివరగా స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఘనంగా సన్మానిస్తూ, అభినందనలు తెలియజేశారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి

**- జిల్లా ఇంచార్జ్ మంత్రి చేతుల మీదుగా పసుపు కండువ కప్పుకున్న జడ్పిటిసి దంపతులు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడులో రాజకీయ పరిణామాలు మలుపు తిరుగుతోంది. నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్గా కూరపాటి శంకర్ రెడ్డి పగ్గాలు చేపట్టడంతో రాజకీయ సమీకరణాలు వేగవంతంగా మారి టిడిపి మరింత బలపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగా గురువారం తిరుపతిలో గ్రాండ్ రిడ్జ్ హోటల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ అధ్యక్షతన టిడిపి నియోజక వర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు సర్పంచులు,సోషల్ మీడియా కన్వీనర్లు,మాజీ సర్పంచులు పలువురు వైయస్ఆర్సీపీ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో తొలత జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులను సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించి పసుపు కండువాను కప్పారు. అనంతరం ఆరూరు సర్పంచ్ అలివేలు కమల్ పెద్దఈటిపాకం సర్పంచ్ రూబెన్, చిన్నఈటిపాకం సర్పంచ్ గోవిందస్వామి, అలిమేలుమంగాపురం సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి,వైసిపి నాయకుడు ఢిల్లీబాబు యాదవ్,దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి, మల్లవారిపాలెం ఈస్ట్ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య, కాలమనాయుడు పేట మాజీ సర్పంచ్,వైసీపీ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గోవిందస్వామి,దాసుకుప్పం అడ్వకేట్ నాగరాజు, పేరడం కిష్టయ్య,వైసిపి సత్యవేడు నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ శ్యాంప్రసాద్ రెడ్డి,వైసిపి సత్యవేడు మండల సోషల్ మీడియా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పేరడం కిష్టయ్య సురుటపల్లి మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు మునివేలు,సత్యవేడు పట్టణం మూడవ సచివాలయ వైసీపీ కన్వీనర్ మునికుమార్ తదితర ముఖ్య నాయకులు వారి వారి అనుచరులకు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత, టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు 1 ఒకటవ తేదీ నుండి 7వతేదీ వరకు ఏర్పేడు మండ లంలో నిర్వహించారు. రేణిగుంట ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణ వేణి అధ్యక్షతన ఈ కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు ఆవశ్యకతను తెలిపే విధంగా గర్భవతులు బాలింతలకు అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కలిగించారు. మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. నాగంపల్లిలో జరిగిన కార్యక్రమాల్లో సూపర్వైజర్ రత్నమ్మ మాట్లాడుతూ తల్లిపాలు ఆవశ్యకతను ప్రతి ఒక తల్లి గుర్తించాలని బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట ముని, వెల్ఫేర్ అసిస్టెంట్ పురుషోత్తం ,అంగన్వాడీ కార్యకర్త కె. లక్ష్మమ్మ, సహాయకురాలు రేఖ, తల్లులు పాల్గొన్నారు.



## రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

**కేవీ బి పురం మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంవి రాజులు కండిగ వద్ద రెండు బైక్ లు ఢీ కొట్టుకొని అపస్మారక స్థితిలో వాళ్లకు వెళ్లారు. ఒకరు ఒక మోటారు సైకిల్లో ఇద్దరు మరో బైక్ లో ఎదురెదురుగా ఢీకొన్నారు సమయం తొమ్మిది గంటల 9 గంటల 40 నిమిషాలు రాత్రి ఢీకొన్నవారు వారు కోల్కోని స్థితిలో తీవ్ర రక్త గాయాలు తో 108 ద్వారా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి హుటాహుటిన తరలించారు. మండలంలోని మఠం గ్రామం వద్ద కాళహస్తి వైపు ఒక బైకు ఒక బైకు వచ్చి ఈ రెండు బండ్లు తీవ్ర గాయాలైనారు పల్సర్ మోటారు బండి గా ఉంది. మరో మోటార్ సైకిల్ పల్సర్ బండి వాళ్ళు నింద్ర మండలం కావునూరు గ్రామానికి చెందిన ఎస్టీలుగా తెలుపుతున్నారు. అసలు ఈ యాక్సిడెంట్ ఎలా జరిగింది అని తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై వెళ్లేసరికి అప్పటికే 108 లో క్షతగాత్రులను శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు చుట్టుపక్కల వాళ్ళు చెప్పడం జరిగింది. రెండు బైక్ లను సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్ను తీసుకొచ్చారు చూపరులు సీరియస్ ప్రాణపాయస్థితి మాత్రం ఉం దని అంటున్నారు వివరాలైతే తెలియ రావాల్సింది. కేసు నమోదు చేసి కే వి బి పురం మండల దర్యాప్తు చేపడుతున్నారు.





## నగరంలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేయర్, కమిషనర్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మేయర్ ఎస్ అముద అధికారులను ఆదేశించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గనిర్దేశంలో గురువారం మేయర్, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, నగరపాలక అధికారులు నగరంలోని ఎమ్మెస్సార్ సర్కిల్, పలమనేర్ రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో మేజర్ డ్రైన్లను పరిశీలించారు. ప్రధానంగా వర్షాలు కురిసినప్పుడు ఎగువ ప్రాంతాల నుంచి ఎమ్మెస్సార్ సర్కిల్ వద్దనున్న కల్వర్టరుకు ఎక్కువగా నీరు రావడంతో నీరు రోడ్డు పైకి వస్తుందని.. ఇక్కడికి నీటి ప్రవాహం తగ్గించేందుకు ప్రత్యామ్నాయ చర్యలపై చర్చించారు. ఇందుకోసం దర్గా సర్కిల్ నుంచి వచ్చే నీటిని ఎమ్మెస్సార్ వైపు రాకుండా మళ్లించేందుకు వీలుగా మరొక కల్వర్టరు నిర్మించాలని, ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెస్సార్ సర్కిల్ వద్ద కల్వర్టరును మరింత పెద్దదిగా చేయడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడానికి వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.పి.లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఏఈ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**నగరంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్ విస్తృత తనిఖీలు**

వర్షాల నేపథ్యంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్ నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కాలనీలు, మేజర్ కాలువలను పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరడం, మేజర్ డ్రైన్లను, ఇతర మురుగునీటి కాలువల్లో పరిస్థితిపై తనిఖీలు నిర్వహించారు. గురువారం వేకువజామున కురిసిన వర్షానికి నగరంలో పలు ప్రాంతాల్లో నీరు నిలిచింది. రామ్ నగర్ కాలనీ "ఏ క్లాస్"లో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు.



## కుప్పం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వి.కృష్ణమూర్తి

**- డైరెక్టర్లుగా కృష్ణవేణి, అన్నాదొరై లు బాధ్యతలు స్వీకరణ**



**కుప్పం,మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో గురువారం సింగిల్ విండో చైర్మన్గా నులుకుంట గ్రామానికి వి.కృష్ణమూర్తి, డైరెక్టర్లు గా కృష్ణవేణి, అన్నాదొరైలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, రాష్ట్ర టీడీపీ ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబుల ఆధ్వర్యంలో వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఏపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు, కుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈశ్వర్, అశోక్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు చంద్రబాబు వరాలు జల్లు

**- తెలుగుదేశం పార్టీ మైనారిటీ నేత షాకీర్ ఆలీ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హజ్ ముస్లింలు కోసం వరాలు జల్లు హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని టీడీపీ నేత నేత షాకీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రను పూర్తి చేసుకొచ్చిన 72 మందికి రూ. 72 లక్షలు మంజూరు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం శుభపరిణామం అని తెలిపారు. హజ్ యాత్ర కొరకు 2025 వ సంవత్సరంలో 72 మంది విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రాన్ని మొదట ప్రాధాన్యతగా ఎన్నుకున్నారు యాత్రికులు తక్కువగా ఉండడంతో విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దు చేయడం జరిగింది. అందువల్ల వారంతా హైదరాబాద్ నుండి వెళ్లి యాత్రను పూర్తి చేసుకుని వచ్చారు. వారందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిందని తెలిపారు. 2026 వ సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళేవారు విజయవాడ నుండి వెళ్తే వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ముస్లింలు గురించి ఆలోచించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని అన్నారు. శ్రీకాళహస్తి ముస్లింలకు అభివృద్ధి ఈద్గా అభివృద్ధి షాదీ మహా రిపేర్లు పనులు చేసిన వ్యక్తి. అని అనేక పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నఏకైక వ్యక్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అని ఒక ప్రకటనలో తెలిపారు.

## పనిచేయని ఫోన్లు మాకొద్దు : అంగన్వాడి కార్యకర్తలు

**నగరి, మేజర్ న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలు ఫోన్లు మూటగట్టి సిడిపిఓ కార్యాలయంలో అప్పగించి నిరసన కార్యక్రమం స్థానిక మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సీఐటీయూ నాయకురాలు.ధనకోటి ఆధ్వర్యంలో నగరి మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం అందజేసిన ఫోన్లు సరిగ్గా పనిచేయడం లేదని అయినా అధికారులు,ప్రభుత్వం రోజుకో యాప్ ను డౌన్లోడ్ చేసుకున చిన్నపిల్లలు ,బాలింత, బాలింతలకు పౌష్టిక ఆహారం అందుకునే లబ్ధిదారులను పొందుపరచాలని వేధించడం సరికాదని పనిచేయని ఫోన్లను తమకు వద్దంటూ ఒక బాక్సులో వేసి సీడీపీఓ కార్యాలయానికి అందించారు.



## ఘనంగా వరలక్ష్మి సౌభాగ్య వత్రం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో వరలక్ష్మీ వత్రం సందర్భంగా సౌభాగ్యం అనే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ హాజరై మాట్లాడుతూ అష్టలక్ష్మీల రూప విశిష్టతలు విద్యార్థినులు తెలుసుకోవాలన్నారు. సౌభాగ్య వ్రతం నిర్వహించడం వల్ల మానవీయ విలువలతో పాటు మహిళలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, లక్ష్మీకటాక్షం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఏఈఓ రమేష్, అధ్యాపకులు భద్రమణి, ఉమారాణి, విద్యుల్లత, కృష్ణవేణి, డిప్యూటీ వార్డన్లు, సాయి కుమారి, లక్ష్మీ, నాగపద్మ, సూపరింటెండెంట్ శాంతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సమ దుస్తుల పంపిణీ



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉదయ్ శంకర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, రోటరీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన విశ్రాంతి ఉద్యోగుల సంఘం మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయు డుపేట కు చెందిన కీర్తిశేషులు నంద జగదీష్ కుమార్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ విజయప్రభ శ్రీనివాసులు రెడ్డి దంపతులు సీతామహాలక్ష్మి వారి ఆర్థిక సహాయంతో నాయుడుపేట మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు , హిందూ స్మశాన వాటిక సిబ్బందికి, విద్యుత్, పట్టణ నీటి సరఫరా కార్మికులలు 250 మందికి సమ దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపాలిటీ కమిషనర్ ఫజ్లుల్లాలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాయుడు పేట రోటరీ క్లబ్ వారు నాయుడుపేటలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారు అదేవిధంగా పేద వంటరి మహిళల అధిక అభివృద్ధి వైద్యం విద్యకి అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇది నాయుడుపేట పట్టణ ప్రజలకు అదృష్టమని ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారిని కొనియాడారు. ఈ సందర్భంగా నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు లేని నాయుడుపేటని ఊహించుకోలేమని వారు చేసే సేవా కార్యక్రమాలు అనన్య సామాన్యమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిడి ఉదయ శంకర్, కార్యదర్శి కాలేశా, హెచ్ సుబ్రహ్మణ్యం, జె సుబ్రమణ్యం, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదవరం నాగూరయ్య, కార్యదర్శి బట్ల సుబ్రహ్మణ్యం, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పెసల జయరాజ్ గోపాల్, మునునూరు రామచంద్రారెడ్డి, రామ్మోహన్, మునగాల కృష్ణారావు, మాదాబత్తుల చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, రామ్మోహన్, ప్రమీలమ్మ, శశిధర్, మరియు విశ్రాంతి ఉద్యోగస్తులు మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏపీ సచివాలయంలోని నుంచి స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన ఆర్‌టిజిఎస్, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్,175 పార్కులు, ప్రధాన ప్రాజెక్టుల భూ సమస్యలు,జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్రణాళిక, జిల్లాల్లో పిపిపి ప్రాజెక్టులు యాక్టివేషన్ - అన్నదాత సుఖీభవ,యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సాయంత్రం కలెక్టర్ బంగ్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాలో పి 4 ఇంప్లిమెంటేషన్, శ్రీకాళహస్తి దేవాలయం, డాక్యుమెంట్ అప్లోడ్ అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల నందు పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పి4 ఇంప్లిమెంటేషన్, డాక్యుమెంట్ అప్లోడ్ 3, 4 రోజులలో పూర్తి చేస్తామన్నారు.శ్రీకాళహస్తి దేవాలయం, అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లను తనిఖీచేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని రైతులకు యూరియా కావాలని, సన్న బియ్యం జిల్లాకు అధిక మొత్తంలో అవసరముందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌ఓ జి.నరసింహులు, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పిడి శోభన్‌బాబు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, డిఎం అండ్ హెచ్‌ఓ బాలకృష్ణనాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వేడుకగా కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

చీరలు అత్యంత తక్కువ ధరలకు లభిస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడులో వివిధ బ్రాండ్ల రూపంలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా ఆంధ్రరాష్ట్రంలోని తిరుపతి కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్ 8వ షోరూంగా అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. కాంచీపురంలో అతి పెద్ద షోరూం కలిగి ఉండటంతో పాటు సొంత మగ్గాలు, చేనేత కార్మికులు ఉండడంతో మార్కెట్లో మరెవరూ ఇవ్వలేని క్యాలిటీ, ప్రైస్ తమ బ్రాండ్ ఇవ్వగలుగుతోందన్నారు. అంతేకాక ఇటీవలే సాయి సిల్క్ (కళామందిర్) సంస్థ ఐపీవో ద్వారా స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిందని తెలిపారు. ప్రజలందరూ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్ షోరూంను సద్వినియోగం చేసుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి హాజరై షోరూం ప్రతినిధులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ప్రసాద్, డైరెక్టర్లు రాజేష్, సుభాష్ పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్‌కి శుభాకాంక్షలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సు లతో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము కార్యాలయం ఆవరణలో గురువారం సింగిల్‌విండో చైర్మన్‌గా నులుకుంట గ్రామానికి వి.కృష్ణమూర్తి, డైరెక్టర్లుగా కృష్ణవేణి, అన్నా దొరైలు బాధితులు స్వీకరించారు. కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షులు జాకీర్, కౌన్సిలర్లు సోమశేఖర్, నానులు, పార్థసారథిలు గజమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెండవ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించండి

### కమిషనర్ కు విన్నవించిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని రెండవ డివిజన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కమిషనర్ మౌర్య రెడ్డిని కలిసి విన్నవించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ మౌర్య రెడ్డిని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జి లతో కలిసి రెండో డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ డివిజన్లో గుంతల మయమైన రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజ్ కాలువల మరమ్మత్తులు, వీధిలైట్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని కోరారు. కోడూరు బాలసుబ్రమణ్యం వినతిని కమిషనర్ సానుకూలంగా స్పందించి రెండో డివిజన్లో గుంతల మయమైన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపడతామని, లక్ష్మీపురం డివిజన్లో ఉన్న రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు డాక్టర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చొరవ చూపుతానని ఆయన తెలిపారు. ఆయనతో పాటు కమిషనర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శులు బుల్లెట్ రమణ, పుష్పావతి యాదవ్‌లు, మధు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయండి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య నోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్, డీఎఫ్‌ఓ ధరణి తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమర యోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్ర మం రోజున వారికి అందించే ప్రశంస పత్రాల విషయంలో గందరగోళాన్ని నిరోధించేందుకు ముందుగానే వారు సిద్ధంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్‌ను ఏర్పాటు చేయాలని డిఆర్‌ఓకు సూచించారు. దేశభక్తిని చాటేవిధంగా సాంస్కృతిక కార్యక్ర మాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డీఈఓని ఆదేశించారు. జిల్లా పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలోని గ్రౌండ్‌ను పరిశుభ్రంగా ఉండే విధంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. మెప్మా పిడి, డిఆర్‌డిఏ పిడి ఆధ్వర్యంలో స్టాల్స్ శకటాలు, కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా కార్యక్రమాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీన డిస్టిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఘనంగా 79 వ దినోత్సవం వేడుకలు ఉదయం 7.45 నిమిషాల నుండి మధ్యాహ్నం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 15న చిత్తూరులో జరిగే స్వాతంత్ర దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారు. జాతీయ జెండాను ఎగుర వేసి సందేశం ఇస్తారు. స్వాతంత్ర సమర యోధులను సన్మానిస్తారు అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వర్గాలకు సంబంధించిన, ప్రజలకు ఆస్తులు, చెక్కులు, ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలు, ఏపీఎంఐపి డ్రిప్ పరికరాలు రైతులకు పంపిణీ చేస్తారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన శాఖాధికారులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 56 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తొట్టంబేడు మండలం ఉపాధ్యక్షులు తేజ, గంధం శ్రీను, మనీ, నవీన్, ముని చంద్ర, చందు, సాయి, రాజా,ముని కుమార్ , సుబ్రహ్మణ్యం, కత్తిమని వీర మహిళల బత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో రక్షాబంధన్ సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో రక్షాబంధన్ వేడు కలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ ఈ రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకుంటారు. నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అన్న సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతి ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటాము అని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులు తమ తరగతి స్నేహితులను అన్నదమ్ములుగా భావించి రాఖీ కట్టగా, తిరిగి వారు వారి చెల్లెళ్లకు స్వీట్స్ మరియు గిఫ్ట్ ఇచ్చి రక్షాబంధన్ ప్రాముఖ్యతను విద్యార్థులందరికీ తెలిసేలా చేశారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో సోదర సోదరీమణులు ఒకరికొకరు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అమ్మాజీ, ఇన్చార్జులు వాసంతి, కల్పన మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ స్టేట్ డైరెక్టర్ నాగేశ్వర రాజు ఘన సన్మానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల ఎంఎం విలాసం పంచాయతీ పరిధిలో ఉన్న గుట్ట కింద ఇండ్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ స్టేట్ డైరెక్టర్‌గా ఎంపిక చేయడంతో ఆయనను. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రాయ యాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి .రాజేంద్రరెడ్డి, ఎమ్మెల్యే సోదరులు రాజా, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ రవిరాజు, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి, ఎం ఎం విలాసం మాజీ సర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



## బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షురాలుగా మౌనిక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షురాలుగా మౌనిక ఎంపిక చేసినట్లు జెడి నెల్లూరు నియోజకవర్గం అసెంబ్లీ శాసనసభ ఉపాధ్యక్షులు సెందిల్ కుమార్ ఇన్చార్జి రమేష్ ఎంపిక చేసినట్లు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్వేటినగరం మండలంలో ఏర్పాటు చేశారు. చేశారు ప్రసాద్ రెండో ఇంచార్జి మురళి మండలం ఉపాధ్యక్షులు దాము ప్రధాన కార్యదర్శి మనీ బహుజన సమాజ్ పార్టీ మండలం పారిశుద్ధ్య కార్మికులు మహిళా అధ్యక్షురాలు హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోసాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేతకు చంద్రబాబు ఆర్థిక భరోసా - డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం,చేనేత వస్త్రాలపై అయిదు శాతం మేర జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో స్థానిక నేత కళాకారులు పద్మశాలి పేట,కుందేటి వారి వీధి కూడలిలో సియం చంద్రబాబు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికులకు స్వీట్లు పంచి పెట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి గురువారం శ్రీకారం చుడుతున్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.190 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది.ఉచిత విద్యుత్ పథకంతో మగ్గాలపై నేసే నేతన్నలకు నెలకు1,233ల చొప్పున ఏడాదికి రూ.14,956లు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి నెలకు రూ. 2,717ల చొప్పున 32,604ల మేర లబ్ధి కలగనుందని తెలిపారు. చేనేత దుస్తుల పైన 5 శాతం జీఎస్టీ మినహాయింపు పథకం ద్వారా ఏడాదికి రూ.15 కోట్లను నేతన్నలకు చెల్లించాలని నిర్ణయించింది. 2024లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు మరోసారి అండగా నిలిచిందని, 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచడం జరిగింది. అలాగే ఈ ఏడాది జూన్ వరకూ రూ.545.50 కోట్లు నేతన్నల పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించిందని కొనియాడారు. చేనేత కుటుంబాలకు త్వరలో ఆరోగ్య బీమా పథకం వర్తింప జేయడానికి ప్రణాళికలు రూపొందించారని, త్వరలో చేనేత సహకార సంఘాలు ఎన్నికలు కూడా నిర్వహించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తీర్థం వేంకటేశ్వర్లు, ఆర్.సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మురళీ, మునస్వామి, యుగంధర్, శంకరయ్య, మీనమ్మ, లక్ష్మి, గీత, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## తెప్పలపై విహరించిన మువ్వా గోపాలుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తెప్పోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాతతో సేవలో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణం మొదటి గంట రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి మూలవర్లకు అభిషేకం అర్చన రెండవ గంట, సర్వదర్శనం వేణుగోపాల స్వామికి వారికి స్నానపన తిరుమంజునం, పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన నిర్వహించారు. ఉత్సవార్ల సమర్పణ శుద్ధి తిరువీధి ఉత్సవం, ఉత్సవాలను సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో భాజా భజంత్రీలు వేద పండితులు మంత్రోచ్చారణ వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూరవర్తించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈఓ రవి, సూపరెంట్ ముని శంకర్, సురేష్ కుమార్ ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్ , మల్లికార్జున, భాస్కర్, మురళీమోహన్, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన నగరి మరమగ్గ కార్మికులు

**నగరి, మేజర్ న్యూస్:** నగరిలో స్వీట్లు పంచి, టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న నగరి మరమగ్గ కార్మికులు ఇచ్చిన మాట నిలబెట్టుకుని నేటి నుండి పవర్ లూమ్ కార్మికులకి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం ఎన్నో ఏండ్ల కల సాకారం చేసిన చంద్రబాబునగరి గడ్డపై ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పాము– నేడు ఇచ్చాము నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవర్ లూమ్ కార్మికులకు నేటి నుండి ఉచిత విద్యుత్ 500 యూనిట్లు, చేనేతలకు 200 యూనిట్లు అమలుచేస్తున్నందున నగరిలో హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి కృతజ్ఞతలు తెలిపిన మరమగ్గ కార్మికులు..



## చేనేత కార్మిక జాతీయ దినోత్సవంలో శ్రీకాళహస్తి కూటమి నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశానుసారం శ్రీకాళహస్తి పట్టణంలో భాస్కర పేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా 11 వజాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి



శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది, చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా ఏదైతే ఎన్నికల హామీలు నేపథ్యంలో నారా చంద్రబాబు నాయుడు చేనేత అన్నలను ఆదుకునే దిశగా చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచితముగా మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం అని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా నేతన్నలను ఆదుకునే దిశగా నూలు, రంగులు, రసాయనాలు, పైన జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, అదేవిధంగా చేనేతలకు ప్రతి సంవత్సరం త్రిఫ్ట్ నిధులు ఐదు కోట్ల కేటాయించడం జరిగిందని, చేనేత కార్మికులకు 52 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగిందని, చేనేత కార్మికులకు 110 కోట్లు రుణ మాఫీ చేయడం జరిగిందని, నేతన్నలకు 90 శాతంతో సబ్సిడీ సోలార్ ఇస్తున్నటువంటి ఘనత కూటమి ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, అనంతరం సీనియర్ చేనేత నేతన్నలను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పార్టీ జనతా పార్టీ సీనియర్ నాయకులు గరికిపాటి రమేష్ బాబు, కన్నా వెంకటేశ్వర్లు నిన్న వీరయ్య, కోరా రాకేష్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకులకు క్రియాశీల సభ్యుల జాబితా

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న సభ్యులకు పార్టీలో సముచిత స్థానం ఉంటుం దని నియోజకవర్గ పరిశీలకులు రాంకృష్ణారెడ్డి పేర్కొన్నారు. జనసేనపార్టీ అధ్యక్షుడు ఆదేశాల తో అన్ని నియోజకవర్గాల్లో క్రియాశీల సభ్యుల జాబితాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 113 పంచాయతీల నుంచి ప్రతి గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యుల పేర్లను గూడూరు నియోజకవర్గ పరిశీలకులు రాంకృష్ణారెడ్డికి అందచేశారు. గూడూరు జనసేన నాయకులు ముని గిరీష్,పేటేటి చంద్రనీల్ నాయుడులు అందించారు. రాబోయే రోజుల్లో ఈ కమిటీ పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకోవెళ్లడానికి ,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి కూటమి బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తారు అని పరిశీలకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చైతన్య, రాజా శేఖర్, శశి, కృష్ణ, మల్లి తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ సేవలో డిఆర్డిఏ పీడీలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను డిఆర్డిఏ పీడీలు శ్రీదేవి, శ్రీనివాస్‌లు దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు మెమొంటోలు అందించారు. ఏపీఎంలు సుబ్రహ్మణ్యం, మధు, సీసీలు సుగుణ, నాగరత్న, శ్రీనివాసులు, రమేష్ ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## పీడీల మండల సుడిగాలి పర్యటన

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై విజయనగరం డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ అధ్యయనం చేయడంలో భాగంగా గురువారం చిత్తూరు జిల్లాలో పర్యటించారు. ఆయనతో పాటు చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి అధికారు లు మండలంలో స్వయం సహాయక సంఘాలు చేపట్టిన కార్యక్రమాలపై అధ్యయనం చేశారు. చాలా గ్రామంలో పంచలోహ విగ్రహాల తయారీ ఆదేవిధంగా శికారి పాలెంలో ప్లాస్టిక్ ఉపయోగించి బొమ్మల తయారీ వీటితోపాటు ఖాన్ సాబ్ మెట్టలో బిస్కెట్ల తయారీపై అధ్యయనం చేశారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సహించే విధంగా చేయూతనిస్తోందన్నారు. ఇందులో భాగంగా మండలంలో పర్యటించినట్లు పీడీలు శ్రీనివాస్ శ్రీదేవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం, సిసిలు సుగుణ ,నాగరత్న, రమేష్, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్‌ను కలిసిన పిఏసిఎస్ చైర్మన్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్‌ను వెదురుకుప్పం మండలం చవట గుంట సింగిల్ విండో అధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి గురువారం కలిశారు. ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనను చవట గుంట సింగిల్ విండో చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియ జేసినట్లు చైర్మన్ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## దళిత విద్యార్థులకు ఉచిత కోచింగ్



**తడ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎంతో మంది దళిత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ప్రజలు ద్వారా తెలుసుకున్న తిరుపతి జిల్లా ఐడిజేవన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ (10టీవీ విలేకరి) దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఐడిజేవన్ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న టార్గెట్ కోసం సెంటర్ అధినేత నాగరాజు తో సమావేశమై దళిత విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని చర్చించి వారికి ఐడిజేవన్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యను అభ్యసించాలని కోరారు అందుకు స్పందించిన టార్గెట్ కోచింగ్ సెంటర్ నాగరాజు దళిత విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఐడిజేవన్ అధ్యక్షులు తెలిపారు కావున నియోజకవర్గంలో చదువుకు దూరం అవుతున్న దళిత విద్యార్థులు తప్ప కుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 98664 50548, 9177960618.

## ప్లేస్మెంట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ ఆఫీసర్ వ్యవహార శైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్ఎల్ఎస్ఏ, ఎన్ఎస్ఈయూఐ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రిజిస్ట్రార్ భూపతి నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. వారు మట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసిన పలు కంపెనీలలో క్యాంపస్ డ్రైవ్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల నుంచి ప్లేస్మెంట్ అధికారి సుమారు రూ.10వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్రవిచారణ జరిపి ఆయన పై వెంటనేచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈరీఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఎన్ఎల్ఎస్ఏ రాష్ట్రఅధ్యక్షులు సుందర రాజు, ముఖేష్, ప్రకాష్, కుమార్ పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్

**మల్లానూరులో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదల ఆకలి తీర్చడానికే రాష్ట్ర ప్రభుత్వం కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్‌లు పేర్కొన్నారు.కుప్పం మండలం, మల్లానూరు గ్రామంలో నూతన అన్నా క్యాంటీన్ భావన నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే అన్నా క్యాంటీన్ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నా రు. 2014-19 మధ్యకాలంలో అప్పటి టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం అతి తక్కువ ధరలో పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను మూసి



వేసి, పేదల నోటి కాడ కూడు లాగేసిందంటూ ఆరోపించారు. అయితే 2024లో టిడిపి తిరిగి అధికారంలో వచ్చిన వెంటనే రాష్ట్రంలో పలుచోట్ల అన్న క్యాంటీన్లను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణ పరిధిలో అన్నా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి మండలంలోని అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మల్లానూరు గ్రామంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు భవ నాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మాజీ ఎంపీపీ సాంబశివం, మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, కుంజేగానూరు వెంకటేష్, డీలర్ వెంకటేష్, మిట్టపల్లి చలపతి మరియు మండల పరిధిలోని టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉల్లాస్-అక్షర ఆంధ్ర పై శిక్షణ తరగతులు

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో గురువారం వెలుగు ఏపిఎం మునిరాజ అధ్యక్షతన దొరవారిసత్రం మండలంలో రెండవ విడత పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులలో చదవడం రాయడం తెలియని 2390 మహిళలను గుర్తించి వారిని అక్షరాసులుగా 239 మంది స్వచ్ఛందంగా వాలంటీర్ల ద్వారా తయారు చేసే విధానంపై ఒక్కరోజు శిక్షణ సీసీలకు,వివో ఏ లకు ఇవ్వడం జరిగింది. అని ఏపీ ఓ మునిరాజ్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా "ఉల్లాస్-అక్షర ఆంధ్ర" అనే పేరుతో మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈఓ, ఏపిఎం,ద్వారా పర్యవేక్షించి తద్వారా మహిళ నిరక్షరాస్యను అక్షరాసులుగా చేయుటకు సీసీలు వివో ఏలు కలిసి పని చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ మోడల్ అధికారి ప్రసాద్, సూపర్వైజర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి-2 కృష్ణయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, సీసీలు, పోలమ్మ, ధనమ్మ, వివో ఏలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైద్యశాలలో తల్లి పాల వారోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రసూతి కేంద్రంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్బుల



ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. గురువారం ఉదయం వార్డులోని బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించి, వారికి పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ పసి బిడ్డలకు తల్లిపాలు దేవుడు ఇచ్చిన వరమని, పుట్టిన బిడ్డలకు తప్పనిసరిగా గంటలోపు తల్లి పాలను పట్టించాలని, దీని ద్వారా బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, డబ్బా పాలను పట్టించడం వల్ల పసి వయసు నుండే అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు మాధురి, కార్యదర్శి లక్ష్మి, బొమ్మిరెడ్డి మైధిలి తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో నిడిగుర్తిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**వాకాడు మేజర్‌న్యూస్:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం వాకాడు మండలంలోని నిడిగుర్తి పిహెచ్‌సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళ లకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్



విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి. ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నిడిగుర్తి వైద్యాధికారులు డాక్టర్ హేమ, డాక్టర్ స్రవంతి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, సర్పంచ్ నాగరాజు, స్థానిక నాయకులు అజిత్, సంపత్, సూపర్వైజర్ సలోమి, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ఘనసన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీనివాస పోలీస్ అకాడమిలో శిక్షణ పొందిన విద్యార్థులు సుమారు 25మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యో గాలు సాధించారని ఆ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భం గా గురువారం ఉద్యోగాలు సాధించిన



విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సంస్థ నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన బోధనను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబెషన్ అధికారి మోహన్ మూర్తి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున, స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర



ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణా మూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలో చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## డివైఈవో ను కలసిన శ్రీకాళహస్తి స్కౌట్స్ సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పుత్తూరు డివైఈవో టి. మహేశ్వరరావును శ్రీకాళహస్తి పట్టణం ఆర్పిబిఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యక్రమాలు గురించి వివరించారు. ఆయన అసోసియేషన్ చేపడుతున్న ట్రైనింగ్ ఇతర సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ



సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ కే వెంకటాద్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు ఆవశ్యకతను ప్రతి తల్లి గుర్తించాలి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తల్లిపాలు ఆవశ్యకతను ప్రతి తల్లి గుర్తించాలి అని అంగన్వాడి వర్కర్లుకు



అవగాహన కలి గించారు. ఏర్పేడు మండలం సీతారాంపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడు తుందని అధికారులు పసి పిల్లలు తల్లులకు అవగాహన కల్పించారు. రేణిగుంట ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణవేణి ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.భారతి, అంగన్వాడి కార్యకర్త కె. సంధ్య లక్ష్మి, ఆశా వర్కర్ అంగన్వాడీ కార్యకర్త కే.విజయలక్ష్మి, జయంతి, అనూష గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

## నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఆవరణలోని బ్రహ్మ గుడి ప్రాంగణంలో శు క్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించను న్నారు. వరలక్ష్మి వ్రతంలో విశేష సంఖ్యలో మహిళలు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు



పూర్తి చేశారు. బ్రహ్మ గుళ్లో షామియానాలు వేసి మహిళలు కూర్చునేందుకు వీలుగా తివాచీలు పరిచారు. ఆలయ సిబ్బంది పూజల కోసం పూజ సామాగ్రిని సిద్ధం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నూతన వధూవరులను మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. చిన్నగొట్టిగల్లు మండలం, జంగావాండ్ల పల్లి గ్రామపంచాయతీ, బోరెడ్డిగారి పల్లె కు చెందిన మాజీ సర్పంచ్ వాసుదేవ రెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డి వివాహ వేడుకలు రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలోని వివిఎంఆర్ కళ్యాణ మండపంలో గురువారం జరిగాయి. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మాధవ రెడ్డి, కరీముల్లా, ఎల్.మహబూబ్ బాషా, మంజూర్, బావాజీ సాహెబ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# వరాలు ఇవ్వమ్మా వర "లక్ష్మిదేవి" .. నేడు వరలక్ష్మి వ్రతం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :**
వరలక్ష్మి వ్రతం దక్షిణ భారత దేశంలోనే ఎక్కువగా జరుపుకుంటారు. ఈ వ్రతాన్ని మహిళలు ఎంతో ప్రత్యేక శ్రద్దలతో ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా లక్ష్మీ దేవి ప్రత్యేక ఆశీర్వాదం లభిస్తుందని ఇంట్లో సిరి సంపదలతో నిండి ఉంటాయని నమ్మకం. మహిళలు దీర్ఘాయుస్సు కోసం, సంతానం ఉజ్వల భవిష్యత్తు, సంతోషకరమైన జీవితం కోసం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు.
ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి తిది కంటే ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని పాటిస్తారు. నేడు సంపదలకు దేవత అయిన లక్ష్మీదేవికి అంకితం చేయబడింది. శుక్రవారం లక్ష్మీదేవికి అంకితమైనప్పటికీ.. లక్ష్మీదేవిని ఆరాధించడానికి శ్రవణ మాసం శుక్రవారం చాలా ముఖ్యమైనదని నమ్మకం. అందుకే వరలక్ష్మీ వ్రతానికి హిందూ మతంలో విశేష ప్రాధాన్యత ఉంది.

**వరలక్ష్మీ వ్రత కథ...**
సూత మహాముని శౌనకుడు మొదలైన మహర్షులని చూసి ఇలా అన్నాడు. 'ఓ మునీశ్వరులారా ! స్త్రీలకు సర్వ సౌభాగ్యములు కలుగు వ్రతమొకటి పూర్వము శివుడు పార్వతికి చెప్పాడు దానిని నేను చెప్తాను వినండి.'ఒకరోజు కైలాస పర్వతమున శివుడు తన సింహాసనము మీద కూర్చుని ఉండగా, పార్వతీదేవి ఆయనని సమీపించి, 'దేవా! లోకంలో స్త్రీలు ఏ వ్రతం చేస్తే సర్వ సౌభాగ్యములను, పుత్రపౌత్రాదులను కలిగి సుఖసంతోషాలతో ఉంటారో అటువంటి వ్రతమేదో సెలవీయండి' అని అడగగా, పరమేశ్వరుడిలా చెప్పాడు. 'ఓ దేవీ! స్త్రీలకు పుత్ర పౌత్రాది సంపత్తులనిచ్చే వ్రతం ఒకటి ఉంది. దాని పేరు వరలక్ష్మీ వ్రతం.

**వరలక్ష్మీదేవిని ఇలా అలంకరించాలి**
వరలక్ష్మీవ్రతం రోజున మహిళలందరూ లక్ష్మీదేవి పూజ చేస్తూ ఉంటారు. కొంతమంది పటాన్ని పూజిస్తే మరికొంతమంది మాత్రం అమ్మవారే స్వయంగా వచ్చి కూర్చున్నట్లు ఏర్పాటు చేస్తారు. ఆ దేవికి పట్టుచీర, ఆభరణాలు, పూలు అలంకరించి మురిసిపోతుంటారు. పూజ చేసే ముందు అమ్మవారిని అందంగా ఎలా కొలువుదీర్చాలో తెలుసుకుందాం...బజారు నుంచి అమ్మవారి ముఖం, చేతులు తెచ్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే బియ్యప్పిండితో తయారు చేసుకోవచ్చు.ఇత్తడి లేదా రాగి చెంబును తీసుకోవాలి. దానికి పై భాగంలో ఒక కర్రను తాడుతో కట్టాలి.అమ్మవారిని ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశంలో ఒక టేబుల్ లేదా పీట వేసి దాని మీద ఒక బిందె పెట్టాలి. దీనిమీద కర్ర కట్టిన చెంబును ఉంచాలి. కర్ర ముందువైపునకు ఉండేలా చూసుకోవాలి. జరీ డిజైన్ ఉన్న జాకెట్ గుడ్డను తీసుకుని చిన్న చిన్న కుచ్చిళ్లతో మడతపెట్టాలి. రెండు చివరలా అలాగే మధ్య భాగంలో క్లిప్పు పెడితే కుచ్చిళ్లు విడిపోవు. ఇలా తయారుచేసుకున్న కుచ్చిళ్లను చెంబు వెనక నుంచి కర్ర మీదుగా ముందుకు వేలాడదీయాలి. చివరల ఉన్న క్లిప్పులను తీసివేసి కుచ్చిళ్లను గుండ్రంగా వచ్చేలా అందంగా సర్దాలి. ఈ కుచ్చిళ్లను మొదటి చెంబు పై భాగానికి కలుపుతూ లేస్ లేదా దారంతో గట్టిగా కట్టాలి. కర్ర మీద కుచ్చిళ్లను చక్కగా పరచాలి. తరవాత పొడవైన హారం, పెద్ద లాకెట్ ఉన్న నెక్లెస్ అమర్చాలి. నడుము భాగంలో ముత్యాల: గొలుసు లేదా చిన్న నెక్లెస్ను వడ్డాణంలా పెట్టవచ్చు.
పై చెంబులో కొబ్బరికాయను పెట్టి దాని మీద అమ్మవారి ముఖాన్ని అమర్చాలి. కర్రకు ఇరువైపులా అమ్మవారి చేతులు. పెట్టాలి. ఈ రెండు చేతులకూ గాజులు వేయాలి. తరవాత ఒక పెద్ద పూల దండను తీసుకుని తలపై నుంచి భుజాల మీదుగా వేలాడదీయాలి. ఒక కార్ బోరును గుండ్రంగా కత్తిరించి దానికి బంగారు రంగులో మెరిసే కాగితాన్ని అంటించాలి. దీన్ని అమ్మవారి తల వెనక జాగ్రత్తగా అమర్చాలి.కొన్ని కాగితాలను గుండ్రంగా చుట్టి బంతి మాదిరి తయారు చేయాలి ఇలా రెండు బంతులు తయారు చేసి మొదటి కు అరువక్కలా కుచ్చిళ్ల కింద అమర్చాలి ఇలా చేయడం వల్ల అమ్మవారు పీట మీద కూర్చున్న అనుభూతి కల్గుతుంది.



## నులిపురుగుల నివారణ పై అవగాహన పెంచుకోవాలి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** నులిపురుగుల నివారణ పై ఉపాధ్యాయుల అవగాహన పెంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ అన్నారు. ఆయన గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నులి పురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నులిపురుగుల నివారణ పై మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ పిల్లల కడుపులో నులి పురుగులు ఉంటే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. 1-19 సంవత్సరాల మధ్య ఉన్న వారందరూ నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. అలాగే 2 సంవత్సరాల లోపు పిల్లలకు మాత్రలను పొడి చేసి తాగించాలన్నారు. త్వరలోనే నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. వీటిని పిల్లలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రెడ్డెప్ప ఆచ్చారి, ఎంఈవో శ్రీనివాసులు, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుక వాహనంపై నీలకంఠేశ్వరుని చిద్విలాసం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అను



బంధంగా మండలంలోని ఊరందూరులో వెలసిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం స్వామి, అమ్మవారు చిలుక వాహనంపై విహరించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మలకు విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూ ర్తులకు అలంకార మండపంలో విశేష అలంకరణలు చేశారు. చిలుక వాహనంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను గ్రామంలో ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో వరి పంట సాగు చేయాలి

**: జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు.**

**– ఆరుతడి పంట సాగు చేస్తే వరిలో అధిక దిగబడులు**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో వరి పంటను సాగు చేసి రైతులు అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు తెలిపారు. గురువారం రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడకంతో మంచి లాభాలు వస్తాయన్నారు. రసాయన ఎరువులు వాడిన పంటలను తినడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గుర్తు చేశారు. రైతులు ఆరుతడి పంట పద్ధతిలో వరి పంటను సాగు చేస్తే నీటిని పొదుపు చేయవచ్చని తెలిపారు. అలాగే కరెంటు ఖర్చు తగ్గుతుంది అన్నారు. వరి పంటకు నీటిని ఎక్కువగా ఉంచినట్లయితే పంట తెగుళు ,, రోగాలు బారిన పడే అవకాశం ఉందన్నారు. ఆరుతడి పద్ధతిలో నీటిని ఉంచినట్లయితే వరి పంట దిగుబడి కూడా బాగా వస్తుంది అన్నారు. అలాగే ఎన్ఎఫ్ఏ లు నాంచారమ్మ, ఫైజునిషా, కవిత, మహేష్ లు రైతులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. రైతులు ఆరుతడి పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా తెగుళ్లు, రోగాలు తక్కువగా వస్తుందని, అధిక దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. రైతులకు ఫీల్డ్ నందు పైపులు అమర్చి నీళ్లు ఎలా ఉంచాలో కూడా డెమో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎంటీ ఎన్. రమేష్, ఎల్2 కోమల, ఎల్1 రెడ్డమ్మ, ఐసీఆర్పీఎస్ లు సుధారాణి, రూపకళ, అనంతలక్ష్మీ, ఓబులేసు, రెడ్డమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాల దత్తతపై రెండు రోజుల్లో నీడ్ అసెస్మెంట్ సర్వే పూర్తి చేయాలి

**బంగారు కుంటుబాల దత్తత స్వచ్ఛందమే, ఎవరినీ బలవంతం చేయొద్దు**

**15లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం కాగా ఇప్పటికే 10.10లక్షల దత్తత**

**పి-4 హేండ్ బుక్ లోని సూచనలను పాటిస్తూ అందిరికీ అవగాహన కల్పించండి**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్య మని ఈవిషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్ల కు స్పష్టం చేశారు.బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు,ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు,జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10 వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శు లు ద్వారా కల్పించేం దుకు నిర్దేశించిన నీడ్ అసెస్మెంట్ సర్వే ప్రక్రి యను రెండు రోజుల్లో గా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర పి-4 కు సంబంధించి ఇప్పటికే సియం స్థాయిలో అందరు ప్రజాప్రతిధులు,అధికారులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని కావున దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదన్నారు. అంతేగాక పి-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్‌బుక్‌ను కూడా రూపొందించి అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈకార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీనిపై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఈప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆవివరాలను (ppp.nidhi.apcffs.in)అనే వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,దేవాదాయ,ఆర్ధిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్‌గా రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్‌న్యూస్:** కాణిపాకంలో వెలసిన స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడకు, చిత్తూరు వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డికి, జడ్పీచైర్మన్ శ్రీనివాసులుకు ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ అధికారులు స్వాగతం పలికి తదనంతరం వేద పండితులు అమ్మవారి తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని వెంకటే గౌడ గణనాథుడిని కోరి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట చెంగారెడ్డి, ప్రహల్లాద, నాగరాజ్, ప్రసాద్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాత నాగరాజ రెడ్డి ఉపకార వేతనాలు మంజూరు చేశారు. పెద్దమల్లెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఊటుకూరువారిపల్లికి చెందిన దేవులపల్లి రామచంద్రారెడ్డి పేరు మీదుగా ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం లండన్‌లో నివసి స్తున్న ఎన్ఆర్ఐ నాగరాజ రెడ్డి పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.27వేలు విలువ చేసే ఉపకార వేతనాలను అందిస్తామని అన్నారు. దీంతో 548 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన ధవనేశ్వర్‌కు రూ.12వేలు, 547 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన గౌతంకుమార్‌కు రూ.9వేలు, 482 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన వినీలకు రూ.6వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ నగదు బహుమతులతో విద్యార్థు లు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. దాత నాగరాజ రెడ్డిని ఎంఈఓ శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు నాగరాజ రెడ్డి, ఉమా, అన్వేష్ , ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కిల్ హబ్‌లో సర్టిఫికెట్లు ప్రధానం



**పలమనేరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పలమనేరు ఎస్‌విసిఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పడిన " స్కిల్ హబ్"లో వివిధ ఉచిత కోర్సుల్లో శిక్షణ పొంది, ఉత్తీర్ణులు అయినటువంటి వారికి గురువారం కళాశాలలో సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ " కోర్సు లో 28 మందికి మూడు నెలల శిక్షణ పొందిన తర్వాత సర్టిఫికెట్లు పొందినట్లు చెప్పారు.ఈ ఉచిత కోర్సులో నేర్చుకున్న నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలను పొందవచ్చని.ఈ స్కిల్ హబ్ లో తరచూ కొత్త ఉచిత కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కొరకు ఈ నంబరును సంప్రదించగలరు వి.సిసింద్రీ (091 84658 30771), ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్,ఎం. వెంకటేశులు,కాలేజీ స్కిల్ హబ్ ఇంచార్జి కే.సి. హెచ్.వి.సుబ్బయ్య నాయుడు, కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి.సిసింద్రీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఉద్యోగస్తుల సమావేశం



**పలమనేరు మేజర్ న్యూస్:** 7-08-2025 ఉదయం 10 గంటలకు రాష్ట్ర పెన్షనర్ల సంఘం భవనము నందు పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు రత్నారెడ్డి అధ్యక్షతన నెలవారి సమావేశము నిర్వహించడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులు అయిన నల్లా రెడ్డికి 90 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా వారి దంపతులను శాలువతో సత్కరించారు. అధ్యక్షులు రత్నా రెడ్డి మాట్లాడుతూ.... ఎస్బిఐవారు 23/7/2025 తేదీ నుండి అమలు చేయుచున్న ఎస్బిఐ ట్రిబ్యూట్ పథకం గురించి సభ్యులకు తెలియజేశారు. ఈ పథకం ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందు అకౌంట్ ఉన్నవారు చనిపోయిన 72 గంటల లోపల బ్యాంకు వారికి తెలియజేసిన చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు గాని వారి బంధువులకు గాని 30 వేల రూపాయలు ఉచితంగా అందజేయబడును. చనిపోయిన వారిని బ్యాంకు వారు గుర్తించుటకు వారి ఆధార్ కార్డు, పి.పి.ఓ.పాన్ కార్డు మొదలగు వాటిని సమర్పించవలసి ఉంటుందన్నారు.అదీ గాక చనిపోయిన వ్యక్తి ఆ బ్యాంకు నందు 10 సంవత్సరములు మించి పెన్షన్ తీసుకుని ఉండాలి. స్వాతంత్ర దినోత్సవమునకు ముఖ్య అతిథిగా రిటైర్డ్ డీఈవో చంద్రమ్మని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు దవనముని పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రావణ మాసంలో ప్రతి ఏటా మూడు రోజులపాటు నిర్వహించబడే పవిత్రోత్సవాలు గురువారంనాడు పవిత్ర పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. తొలి రెండురోజుల్లాగానే గురువారం ఉదయం కూడా యాగశాలలో ఋత్వికులు హోమాలను నిర్వహించారు. తరువాత ఉదయం 9 నుండి 11 గంటల నడుమ ఉత్సవమూర్తులకు వరుసగా గోక్షీరము, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపుతో అభిషేకించి చివరగా చందన పూతను పూశారు. ధూపదీప హారతులు నివేదించారు. దీనితో స్నపన తిరుమంజన కార్యక్రమం శాస్త్రోక్తంగా ముగిసింది. కాగా గురువారం మధ్యాహ్నం 1 గంటకు విశేష సమర్పణ, 4 గంటలకు ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఇక రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీమలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవిలతో కూడి విమాన ప్రదక్షిణంగా వెళ్ళి ఆలయ ప్రవేశం చేయడంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, తదితర ఆలయ అధికారులు పాల్గొన్నారు.







